



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం | 24 ఏప్రిల్ 2025 | పేజీలు 13


# నాగ్.. ఎంత చెబితే అంతేనా!?

**నువ్వు సూపర్ అయ్యా నాగ. వేళ కాని వేళలో ఉద్యోగ నియామకమే పెద్ద బోగస్. ఎక్కడ ఏ ప్రాంతంలో విఆర్ఏ. అనంత రెవెన్యూ కేంద్రానికి వాచ్మెన్ గా ఎలా వస్తివి. ఆ నియామకపు ఫైల్ ఎక్కడ. మూడో కంటికి తెలియకుండా అడ్డదిడ్డపు ఆ ఫైల్ మాయం చేసి ఎందరో సీనియర్ వీఆర్ఏలు ఉన్నా వాచ్మెన్ గా చేరి దఫేదారుగా నీవు ఎదిగిన తీరు, పై ఉన్నతాధికారి అండదండలు ఉన్నాయంటూ ఆయన పేరు వాడేస్తూ నీవు చెప్పింది ప్రతిదీ చేయాల్సిందే అన్నట్లుగా ఉద్యోగులందరినీ భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రభుత్వ లెక్కలకే అందని అక్రమ సంపాదన కూడ పెట్టావని మేజర్ న్యూస్ కు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.**

- అడ్డదిడ్డ నియామకంతో ఉద్యోగంలో అడ్డంగా ఎదిగేసి
- అక్రమార్జనతో కార్యాలయాన్ని కబంధహస్తాల్లో బిగిస్తున్న వైనం
- పై ఉన్నతాధికారి పేరు చెప్పుకుంటూ రెవెన్యూ సిబ్బందిని భయభ్రాంతులకు
- అసోసియేషన్ అండదండలతో లెక్కకు మించిన ఆస్తుల పోగు
- టచ్ చేస్తే ఆ దఫే"దర్ దశలవారీ వక్ర పనులు వెలుగులోకి..

**అనంతపురం, మేజర్ న్యూస్ (నెట్వర్క్):**

ఇక్కడ మరో కోసమెరుపు ఏమిటంటే ఆయనపై ఉన్నతాధి కారులు ఎవరైనా ఈ నాగవైపుగా చర్యలు తీసుకుందామని వెళ్తే ఆ రెవెన్యూ ఆసోసియేషన్ ను అడ్డంగా వాడేస్తూ వక్ర పనులకు కేరాఫ్ గా మార్చుకుంటున్నాడని సమాచారం. బర్త్ సర్టిఫికెట్ నుండి ఆర్ ఓ ఆర్ వరకు ఆయన చెప్పినట్టుగానేనా? అనంత నగర కేంద్రంలోని ఆ రెవెన్యూ ఉన్నత కార్యాలయానికి పలు పనుల నిమిత్తం ప్రజలు ఎక్కువగానే వస్తుంటారు. అదే ఆ ప్రజల అవసరాన్ని పసిగట్టి కార్యాలయంలో తాను లేనిదే పని జరగదు అన్నట్లుగా ఆ పనులకు ఆ వక్రమార్కుడు ఒక రేటు ఫిక్స్ చేస్తాడని తెలిసింది. ఆయన తెచ్చే ఆ ఫైల్ కు సంబంధించిన పనులను ఆ కార్యాలయంలో ఏ సీట్లో కూర్చున్న అధికారైనా సరే చేయాల్సిందేనట కాదన్నా కూడదన్న ఆపై రెవెన్యూ అధికారి పేరును వాడేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తాడని తెలిసింది.

మిగతా 3లో




## ప్లాస్మా ఎట్ ది రేట్ క్యాస్ట్ ఫీలింగ్..

- వీరా నూతన కళాశాల నిర్వహణకు అర్హులు..?
- కులం బేస్డ్ అడ్మిషన్లతో చెలరేగిపోతున్న ఆ పార్ట్నర్..
- ఎప్పుడో వచ్చిన ర్యాంకులు వేసుకొని తాజా తప్పుడు ప్రచారం..
- అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలంటూ హెచ్చరికలు ఎందుకో...
- ఈవినింగ్ టూషన్స్ అంటూ వేధింపులు...
- కోట రాజస్థాన్ మెటీరియల్ పేరిట బడా మోసం...
- అమ్మాయిల విషయంలో జరిగిన వివాదం కప్పిపుచ్చిన వైనం...
- అడ్డదారిలో అనుమతులు తెచ్చుకునేందుకు కుటిల యత్నం

'మేజర్ న్యూస్' నిశిత పరిశీలనలో అనేక విషయాలు వెలుగులోకి..

మిగతా 04 ▸▸

# కదిరి వైసీపీకి బిగ్ షాక్

**అవిశ్వాస తీర్మానంకు మద్దతు పలికిన 25 మంది కౌన్సిలర్లు**

**అవిశ్వాస తీర్మాన సమావేశం కు గైర్హాజరైన వైసీపీ సభ్యులు**




## కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ నజీమున్నీసా పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

**మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ లు గంగాదేవి, రాజశేఖర్ రెడ్డి లపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం**

**కదిరి, మేజర్ న్యూస్ :**

కదిరి వైయస్సార్సీపికి బిగ్ షాక్ తగిలింది. కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ నజీ మున్నీషా పై ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ లు గంగా దేవి, రాజశేఖర్ రెడ్డి లపై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. కదిరి మునిసిపాలిటీలో మొత్తం 36 వార్డులు ఉండగా, 25 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం కు మద్దతు పలకడంతో చైర్ పర్సన్ పై అవిశ్వాసం నెగ్గింది. వైసిపి కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన సమావేశం కు గైర్హాజరయ్యారు. కూటమి ఖాతాలో కదిరి మున్సిపాలిటీ చేరడంతో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. కాగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చైర్మన్ కు కదిరి మున్సిపల్ చైర్పర్సన్ పై అవిశ్వాసం తీర్మానం ప్రవేశపెట్టాలని ఇటీవలనే టిడిపి, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు ఫిర్యాదు చేయగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఈనెల 23వ తేదీన అవిశ్వాసం తీర్మానం పెడతా మని ప్రకటించారు. అందులో భాగంగానే ఎన్నికల అధికారి, కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ, మున్ని పల్ కమిషనర్ కిరణ్ కుమార్ అధ్యక్షతన బుధ వారం ఉదయం 11 గంటలకు సమావేశ భవనం నందు అవిశ్వాస తీర్మానం సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కౌన్సి లర్లంతా అవిశ్వాసానికి మద్దతుగా ప్రకటించడంతో ప్రస్తుతం ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్ లు పదవిని కోల్పోయారు. అంతకు ముందు విహారయాత్రలో ఉన్న కౌన్సిలర్లంతా ఒకే బస్సులో మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొన్నారు. నేరుగా మున్సిపల్ కౌన్సిల్ హాల్ కు కౌన్సిలర్లంతా చేరుకొని అవిశ్వాస తీర్మానానికి మద్దతు ప్రకటించడం జరిగింది.

**కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు**

కదిరి మున్సిపల్ చైర్ పర్సన్ అవిశ్వాస తీర్మాన సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు.

మిగతా 3లో



నేడు శ్రీ సత్యసాయిబాబా

## ఆరాధన ఉత్సవాలు..

నారాయణ సేవకు సిద్ధమైన స్టేడియం..

పేజీ 5



## వైసిపి పాలనలో మున్సిపాలిటీలో మితి మీరిన అవినీతి అక్రమాలు

పేజీ 5

## సాయి విజ్ఞాన్ విద్యార్థుల విజయకేతనం..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మూడో రోడ్డు సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు 2024-25 పదవ తరగతి ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారు. అత్యుత్తమ మార్కులతో తమ హవాను కొనసాగించారు. కె రోహిత్ 575, వరుణ్ సందేశ్ 574, మొహమ్మద్ ఆరీజ్ 571, స్రవంతి 552, జస్వంత్ 549, మని చరణ్ 538, సుబ్రహ్మణ్యం 535, రమేష్ 535, పవన్ కుమార్ 531, మహీదర్ 528, దివ్యాంజలి 524 మార్కులు సాధించారు. ఈ ఏడాది సాయి విజ్ఞాన్ పాఠశాల 91.3 శాతం ఉత్తీర్ణత సాధించగా.. తెలుగులో 98.2, హిందీలో 100, ఇంగ్లీషులో 100, మ్యాథమెటిక్స్ 93.1, సైన్స్ 98.2, సోషల్ స్టడీస్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు, కరుణాకర్ బాబు, ప్రిన్సిపల్ లావణ్య రామ్ తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి మిఠాయిలు పంచిపెట్టారు. విద్యార్థులు తల్లిదండ్రుల నడుమ బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## శివరాంపేటలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం శివరాంపేట అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడీ టీచర్లు బుధవారం ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సెంటర్లో ఉన్న 12 మంది ఐదు సంవత్సరాలు పైబడిన విద్యార్థులను ఎంపీపీ పాఠశాలలో మొదటి తరగతికి ప్రమోట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ శ్యామల, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం గీతా వాణి, టీచర్ సురేఖ, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షల ఫలితాల్లో విడపనకల్ మండలం 50% ఉత్తీర్ణత

విడపనకల్, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు మార్చి నెలలో నిర్వహించిన పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో విడపనకల్ మండలం 50% ఉత్తీర్ణత లో నిలిచింది. మోడల్ స్కూల్లో 68 విద్యార్థులకు గాను 41 మంది విద్యార్థులు, కేజీబీవీ పాఠశాల నందు 40 మంది విద్యార్థినీలకు గాను 26 మంది విద్యార్థినీలు, విడపనకల్ హై స్కూల్ నందు 80మంది విద్యార్థులకు గాను 30 మంది విద్యార్థులు, గడేకల్ హైస్కూల్ నందు 135మంది విద్యార్థులకు గాను 75 మంది విద్యార్థులు, కొట్టాలపల్లి హైస్కూల్ నందు 8మంది విద్యార్థులకు గాను 6 మంది విద్యార్థులు,చీకులగురికి హై స్కూల్ నందు 24మంది విద్యార్థులకు గాను 5 మంది విద్యార్థులు,కరకముక్కుల హైస్కూల్ నందు నందు 26 మంది విద్యార్థులకు గాను 16 మంది విద్యార్థులు, హావలిగ హైస్కూల్ నందు 117మంది విద్యార్థులకు గాను 52 మంది విద్యార్థులు, పాల్తూరు హై స్కూల్ నందు123 మంది విద్యార్థులకు గాను 58 మంది విద్యార్థులు, పదవ తరగతి పరీక్షల్లో పాస్ అయ్యారు. మండల టాపర్లుగా ప్రథమ స్థానం నరసింహారెడ్డి 575 మార్కులు, ద్వితీయ స్థానం మనోజ్ 549 మార్కులు, తృతీయ స్థానం వర్షిణి 538 మార్కులు సాధించారు. మండలం మొత్తం మీద 621మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 309 విద్యార్థులు పాస్ అయ్యారు. 312 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు.

## రామ సాగరం గ్రామంలో రామస్వామి దేవస్థానం భూముల వేలం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామసాగరం గ్రామము నందు వెలసిన శ్రీ రామ స్వామి దేవస్థానంకు సంబంధించిన భూములను అనంతపురం డివిజన్ పర్యవేక్షణ అధికారి వన్నూరు స్వామి సమక్షంలో కార్యనిర్వహణాధికారి బి బాబు ఆధ్వర్యంలో వేలము నిర్వహించగ 1,27,000 రూపాయలు ఆదాయము వచ్చింది. గత సంవత్సరంలో రూ.30,000లు వేలం పాడారని, గతంలో కంటే ఈ సంవత్సరం రూ.97,000లు ఎక్కువ ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవదాయ సిబ్బంది ఆనంద్, ఆదినారాయణ రెడ్డి, బాలరాజు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ పాఠశాలలో ఘనంగా "కిడ్స్ కాన్వొకేషన్ ట్రెడిషన్ "




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన బెళుగుప్ప లోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం " కిడ్స్ కాన్వకేషన్ ట్రెడిషన్ " విద్యా ప్రోత్సాహక అవార్డుల ప్రధానోత్సవంను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి-1 మల్లారెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొదట వారు చదువుల తల్లి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రోత్సాహంతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. పట్టణాల్లోని కార్పొరేట్ పాఠశాలల్లో నిర్వహించే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో "కిడ్స్ కాన్వికేషన్ ట్రెడిషన్" విద్య ప్రోత్సాహక అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించిన సన్ రైజర్స్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. చదువులో ప్రణాళిక, లక్ష్యం, పట్టుదల ఉంటే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన చదువుతోపాటు, క్రమశిక్షణ నేర్పించాలన్నారు. అనంతరం ప్రీ ప్రైమరీ తరగతుల నుంచి ఏడవ తరగతి వరకు సమ్మేటివ్ అసెస్మెంట్ 2లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్, సర్టిఫికెట్లను అందిస్తూ యూనివర్సిటీ స్థాయిలో కాన్వికేషన్ డ్రెస్ కోడ్ వేయించి విద్యా ప్రోత్సాహక అవార్డులను అందజేశారు. అబాకస్, వేదిక్ మ్యాథ్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లారెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగరాజు, కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం రషీదాభేగం, మమత, భారతి, ఎర్రిస్వామి,శివ, శిరీష, మాలశ్రీ, నందిని, నవీన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాల్లో లక్ష్మి హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అత్యుత్తమ ప్రమాణాలు పాటించడం వల్ల 2024-25 టెన్త్ క్లాస్ ఫలితాల్లో లక్ష్మి హై స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. జోష్నాశ్రీ 594, సి. గీతికా 594, రుత్విక్ పవన్ రెడ్డి 594, హాఫసన ఫిర్దోస్ 593, మహమ్మద్ రిహాన్ 593, లలిత్ కుమార్ రెడ్డి 593, దివిజేష్ రెడ్డి 592 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఏడు మంది విద్యార్థులు 590 మార్కులు, 39 మంది 580 మార్కులు, 570 ఆ పైన సాధించిన విధ్యార్థులు 67మంది, 560 ఆ పైన సాధించిన విధ్యార్థులు 97 మంది, 550 ఆ పైన సాధించిన విద్యార్థులు 117 మంది ఉన్నారన్నారు. ఇంతటి ఘన విజయం సాధించిన మా లక్ష్మి విద్యా సంస్థల విద్యార్థిని, విధ్యార్థులకు, వారి తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.

## శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రభంజనం

### వందశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీ నేతాజీ స్కూల్



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రంలోని శ్రీ నేతాజీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులు తమ ప్రభంజనం చాటారు.టెన్త్ ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.24మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 24మంది విద్యార్థులు పాస్ అవ్వగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు.అంబటి విజయలక్ష్మి 582 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందారు. కల్లె బిందు సుధా 569, నిట్టూరు తేజశ్విని 565, శ్రీశైలం ప్రియాంక 562,నిట్టూరు లోహిత 545, గుగ్గుల పార్థసారథి రెడ్డి 534 మార్కులు సాధించారు. మరో 9 మంది విద్యార్థులు 500 మార్కులు పైన సాధించారు.ఇది విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత మరియు తల్లిదండ్రుల సహకారానికి నిదర్శనమని నేతాజీ స్కూల్ యాజమాన్యం తెలియజేసింది.శ్రీ నేతాజీ స్కూల్ ఉత్తమ విద్యా సంస్థగా నిలుస్తుండటం సంతోషకరమని తెలియజేశారు

## బెలుగుప్ప మండలంలో పదవ తరగతి పరీక్షలలో 60% ఉత్తీర్ణత

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మండల టాపర్

### 550మార్కులు సాధించిన 5మంది విద్యార్థులకు విమాన యాత్ర - ఎంఈఓ





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షలలో బెలుగుప్ప మండలలో 399 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా అందులో 241 మంది ఉత్తీర్ణత సాధించాలని మండలములో 60% ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. మండలంలో మొదటి మూడు స్థానాలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే సాధించారని, మండలంలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బెలుగుప్ప) విద్యార్థిని వై. ఈశ్వరి 600 గాను 574 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. అలాగే ద్వితీయ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బెలుగుప్ప) టి మధుశ్రీ 568 మార్కులు, తృతీయ స్థానం గంగవరం జిల్లా పరిషత్ పాఠశాల చెందిన పోజియా 563 అలాగే శ్రీ శ్రీనివాస విద్యా నికేతన్ విద్యార్థి వి.హర్షవర్ధన్ 563 మార్కులతో మండల తృతీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించారు. మండల ఎంఈఓ మల్లారెడ్డి 570 మార్కులు వచ్చిన వారికి బెంగళూరు నుంచి హైదరాబాద్ కు విమానయాత్రకు ఖర్చు భరిస్తానని ఇంతకు ముందు ప్రకటించారు కానీ 574మార్కులు ఒకరికే సాధించారని అందువలన మండలంలో 550పైగా మార్కులు వచ్చిన 5మంది విద్యార్థులను సొంత ఖర్చులతో విమాన యాత్రకు తీసుకువెళ్తానని ఎంఈఓ మల్లరెడ్డి తెలిపారు.

## పింఛన్ల తొలగింపుపై డిప్యూటీ డైరెక్టర్ విచారణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని వ్యాసాపురంలో అర్హత కలిగిన వారి పింఛన్లను తొలగించారని గ్రామ సర్పంచ్ సీతారాములు అధికారులకు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ( ఎఫ్ ఏ సి ) రాధిక విచారణ చేపట్టారు. 2020 - 21 సంవత్సరంలో 28మంది పింఛన్లను తొలగించారని, గ్రామ రెవెన్యూ సహాయకునికి ప్రభుత్వ పింఛన్ అందజేస్తున్నారన్న ఫిర్యాదు మేరకు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాధిక గ్రామ సర్పంచ్ సీతారాములు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ విశ్వనాథ్, గ్రామ కార్యదర్శి సమక్షంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ వెల్ఫేర్ అసిస్టెంట్ అప్పటి అధికార పార్టీ వైకాపా తొత్తు లా పనిచేశారని, తెదేపా కి చెందిన వారన్న అక్కసుతోనే పింఛన్లను తొలగించారని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఇరువురి వాదనలు విన్న డిప్యూటీ డైరెక్టర్ రాధిక సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్డబ్ల్యు, ఎంపీడీవో, గ్రామ కార్యదర్శి ఇచ్చిన నివేదిక పై పూర్తిస్థాయిలో విచారణ చేసి జిల్లా కలెక్టర్ కు రిపోర్టును పంపుతానని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ కు వచ్చిన డిప్యూటీ డైరెక్టర్ రాధిక విచారణ గ్రామస్థాయిలో జరపకుండా రాయంపల్లి గ్రామ సచివాలయంలో జరపడం పలు విమర్శలకు తావిస్తోంది.

## అంగన్వాడి ఆయాలు.. చిన్నారుల పట్ల బాధ్యత కలిగి ఉండాలి

### ఉరవకొండ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాల్లో విధులు నిర్వర్తించే ఆయాలు చిన్నారుల పట్ల బాధ్యత కలిగి ఉండాలని సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి సూచించారు. ఉరవకొండ, విడపనకల్ మండలాల అంగన్వాడీలో పనిచేసే ఆయాలకు బుధవారం సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో వారి విధుల పట్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులను నిర్దేశిత సమయానికి కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ మెనూ అనుసరించి పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని వండి పెట్టాలని చెప్పారు. ప్రీ స్కూల్లో నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో ఆయాలు కూడా తమ వంతు బాధ్యత వహించాలని గుర్తు చేశారు. చిన్నారులు కేంద్రాలకు వచ్చే సమయంలో శుభ్రత పాటించేలా చూడాలని, పిల్లలు టాయిలెట్



ఉపయోగించుకునే విధానాన్ని నేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించడం, పౌష్టికాహారం పై అవగాహన, గ్రోత్ మానిటరింగ్, గృహ సందర్శనాలు లాంటివి విధిగా నిర్వర్తించాలని తెలిపారు. పిల్లలను ఇంటి నుంచి కేంద్రానికి తీసుకురావడం, ఇంటి వద్ద వదలడం, వారికి మంచి అలవాట్లు నేర్పించడం తదితర విషయాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమారాణి, విజయ కుమారి, తిరుపాల్ బాయ్, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పాఠశాల ఫలితాలు బుధవారం రోజున విడుదలయ్యాయి. ఈ పరీక్షా ఫలితాల్లో కరుట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కే.జయసూర్యరెడ్డి 600 మార్కులు కు గాను 556 మార్కులు సాధించి మండల వ్యాప్తంగా మొదటి స్థానం లో నిలిచారు. కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాయత్రి నే విద్యార్థిని 528 మార్కులు సాధించగా అదే కూడేరు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ జాహ్నవి 520 మార్కులు సాధించారు. ఈ లలిత 510 మార్కులు సాధించింది. కరుట్లపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ఎన్. నిఖిత అనే విద్యార్థిని 510 మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నందు ఎం. వెన్నెల 482 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా ఎ . నవ్య శ్రీ 462 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. మరుట్ల-2 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పి. మణికంఠ 476 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా అదే స్కూలుకు సంబంధించిన విద్యార్థిని టీ సౌజన్య 398 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. జల్లిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జె . అంకిత అనే విద్యార్థిని 472 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా అదే స్కూల్ నందు ఏ.మల్లికార్జున అనే విద్యార్థి 409 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. కొర్రకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సాయి ప్రీతిక 441 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా అదే స్కూల్ నందు ఆర్ జ్యోతి అనే విద్యార్థిని 409 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. కమ్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు దీపిక అనే విద్యార్థిని 370 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా అదే స్కూల్ నందు పల్లవి అనే విద్యార్థిని 328 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.అనంతరం విద్యార్థినిలు మాట్లాడుతూ 10 వతరగతి పబ్లిక్ పరీక్షల్లో విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని మేము పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడానికి మేము చదువుతున్న మా పాఠశాలలు విద్యార్థి, విద్యార్థి నిలు వెనుక టీచర్ల యొక్క కృషి ఎంతో ఉందని అలాగే మాకు క్రమశిక్షణతో పాటు విద్యా బుద్ధులు నేర్పించడం వల్లనే ఈరోజు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యామని విద్యార్థి, విద్యార్థినిలు టీచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మే డే స్ఫూర్తితో ప్రపంచ కార్మికులు ఏకంకండి



అనంతపురం మేజర్ న్యూస్ : మే డే స్ఫూర్తితో ప్రపంచ కార్మికులు ఏకం కావాలని ఏపీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఎఐటియుసి డిస్కం అదనపు కార్యదర్శి ఇబ్రహీం పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని పవర్ ఆఫీస్ లో మే డే స్ఫూర్తితో ప్రపంచ కార్మికుల ఐకమత్యం కోసం కృషి చేయాలని కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఎలక్ట్రిసిటీ మీటర్ రీడర్స్ రాష్ట్ర కోశాధికారి రమేష్ బాబు ఉమ్మడి అనంతపురం జిల్లా అవుట్ సోర్సింగ్ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి ఏపీ ఎలక్ట్రిసిటీ మీటర్ రీడర్స్ కార్యదర్శి కిరణ్ జిలాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో ఉన్న శివశక్తి ఆలయం ఎదుట ఉన్న ఇంటిలో ఉరేసుకుని నింబగళ్ళు ప్రతాప్ అనే వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని పోలీసులు వెల్లడించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నాగ్... ఎంత చెబితే అంతేనా!?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇదే కాదు సుమీ కార్యాలయంలోని మహిళా ఉద్యోగినుల పట్ల కూడా ఏక వచనంతో మాట్లాడుతూ మానసికంగా వేధిస్తున్నాడని తెలిసింది. ఈ ప్రాంతంలోని ఈ కార్యాలయానికి ఏ ఉన్నత అధికారి వచ్చినా తాను చెప్పింది ఏదైనా ఊకొట్టాల్సిందేననే ఆలోచనలో ఆ దఫేదారు ఉన్నట్లు తెలిసింది. ఈయన పైఅధికారుల వద్ద విధేయుడిగా నటిస్తూ వారి వద్దే ఉంటూ వారిలోని లోటుపాట్లు కనిపెట్టి వారినే బ్లాక్ మెయిల్ చేసేంత స్థాయికి ఎదిగిపోయాడని వినికిడి. ఎవరా.. వేళ కాని వేళలో తండ్రి ఉద్యోగం చాటున వీఆర్ఏ నుండి వాచ్మెన్ గా ఎందరో సీనియర్లు ఉన్న దఫేదారుగా అవతారం ఎత్తి అడ్డదిడ్డవు ఆ నియామకపు ఫైలు మాయం చేసిన ఆ కార్యాలయంలోని ఆ దాఫేదర్ ను ఒక్కసారి టచ్ చేస్తే వక్ర పనులు ఒక్కొక్కటి వెలుగులోకి ఇట్టే వచ్చేస్తాయట. ఆ వివరాలు అన్నింటిని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మేజర్ న్యూస్ మరోకథనం లో వివరించే ప్రయత్నం చేస్తుంది.

## పదో తరగతి ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థుల విజయకేతనం





గార్లదిన్నె మేజర్ న్యూస్ :స్థానిక ఆదర్శ పాఠశాల 10వ తరగతి ఫలితాలలో ఆదర్శవం తమైన ఫలితాలు సాధించి. 89 మందికి గాను 76 మంది ఉత్తీర్ణులై 85% ఉత్తీర్ణత శాతం సాధించారని ప్రిన్సిపల్ సతీష్ తెలిపారు . సాయి అఖిల రెడ్డి 577, బాలచేతన్ 575, లిఖిత 564, ఈశ్వరయ్య 543, మౌనిక భాయ్ 538, లక్ష్మి 530, జ్యోత్స్న 526, సౌమ్య 523, ప్రవల్లిక 521, నవ్యశ్రీ 521, ఇలా మొత్తం పాఠశాలలో 500 పైన మార్కులు 16 మంది విద్యార్థులు సాధించారు. గ్రామీణ పేద విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ సతీష్, ఉపాధ్యాయ బృందం హర్షాతిరేకం వ్యక్తం చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కదిరి వైసీపీకి బిగ్ షాక్

▸▸ మొదటి పేజీ తరువాయి

దీంతో కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో భారీ బందో బస్తు చర్యలు చేపట్టారు. బందోబస్తు చర్యల్లో కదిరి డిఎస్పీ తో పాటు ధర్మవరం డిఎస్పి మహేష్ సైతం పాల్గొనడం జరిగింది. పట్టణంలోని టవర్ క్లాక్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు రాకపోకలు బంద్ చేసి, పోలీసులు బలగాలను మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా భద్రత చర్యల్లో భాగంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో పట్టణ రూరల్ ,ఆఫ్ గ్రేడ్ సిఐలు డివి. నారాయణరెడ్డి, నాగేంద్ర, నిరంజన్ రెడ్డిలతోపాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.

## బెట్టింగుకు అలవాటు పడితే జీవితాలు నాశనం

### యువత చెడు అలవాట్లకు దూరమైతే ఉజ్వల భవిష్యత్తు

### రెండో పట్టణ సీఐ మస్తాన్



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : యువత ఆన్లైన్ బెట్టింగ్, క్రికెట్ బెట్టింగ్, మట్కా, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, యువత చెడు అలవాట్లకు దూరమైతే మంచి భవిష్యత్తు ఉంటుందని రెండో పట్టణ సీఐ మస్తాన్ అన్నారు. జిల్లా ఎస్పీ పి జగదీష్, గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్, ఆదేశాల మేరకు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడుతూ ఈజీగా డబ్బులు వస్తాయనే ఆశతో లక్షల రూపాయలను బెట్టింగ్ లో పోగొట్టుకోంటున్నారు. అలాంటి పరిస్థితి మన గుంతకల్లు పట్టణంలో రాకూడదని దీనికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై వుండాలన్నారు. అలాగే సిటీ కల్చర్ లో గంజాయి కు యువత ఎక్కువగా బానిసై అనేక వ్యాధులకు గురిఅవుతూ ప్రాణాలను తీసుకుంటున్నారు. అలాంటి సంఘటన అనేకచోట్ల అలాంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ముఖ్యంగా తల్లితండ్రులు వారి పిల్లలు స్మార్ట్ మొబైల్ ద్వారా ఏమేమి చేస్తున్నారో వారిపై నిఘా వుంచి ఇలా బెట్టింగ్ ఇతర గంజాయి వ్యసనానికి పాల్పడితే అలాంటి వారిపై పోలీసులకు పిర్యాదు చేస్తే వారికి కౌన్సింగ్ ఇచ్చి వారికి వాటి గురించి అవగాహన కల్పిస్తామన్నారు. నిన్నటి రోజున హిందూపురంలో ఇలా ఓ యువకుడు బెట్టింగ్ భూతానికా భలై పోయాడాని అలా ఎవ్వరూ కూడా తమ పిల్లలను కోల్పోవద్దని తెలిపారు. ఎవరైనా ఇలాంటి వాటికి బానిసలై వుంటే వారి సమాచారం తెలిపితే వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. అదే విదంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన వ్యక్తుల పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో గుంతకల్లు మండలం 53% ఉత్తీర్ణత

### 584 మార్కులతో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థి కె జ్యోతి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు రూరల్ మరియు అర్బన్ పరిధిలో మొత్తం 1175 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష వ్రాయగా అందులో 627మంది ఉత్తీర్ణులు కావడం జరిగినది. 584 మార్కులతో జడ్పీహెచ్ఎస్ కసాపురం విద్యార్థి కె జ్యోతి మండల టాపర్ గా నిలిచారని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్ జరిగి మొక్కజొన్న పంట, డ్రిప్ పరికరాలు అగ్నికి ఆహుతి

### రూ.2లక్షల వరకు పంట నష్టం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దకుంట గ్రామానికి చెందిన చంద్ర అనే రైతు తోటలో ట్రాన్స్ఫార్మర్ లో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగి మూడు ఎకరాలు మొక్కజొన్న పంట మరియు డ్రిప్ వైర్లు అగ్నికి ఆహుతి అయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు రైతు తెలిపిన వివరాలు మేరకు చేతికి వచ్చిన మొక్కజొన్న పంట మరియు డ్రిప్ వైర్లు పూర్తిగా కాలిపోవడంతో రెండు లక్షల వరకు పంట నష్టం వాటిల్లిందని కావున అధికారులు అగ్నికి కాలిన పంటను డ్రిప్పు వైర్లను పరిశీలించి, నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో పామిడి విద్యార్థుల ప్రతిభ



పామిడి, మేజర్ న్యూస్: పదవ తరగతి ఫలితాల్లో పామిడి విద్యార్థులు ప్రతిభ కనపరి చారు. పట్టణంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాల విద్యార్థి వద్దే పీట్ల మను 594 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచాడు. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినీలు 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు 81శాతం, ఖాదర్పేట జడ్పీ హై స్కూలు విద్యార్థులు 60.4 శాతం, ఎద్దులపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 55.2శాతం, పామిడి టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 50శాతం, పామిడి జడ్పీ హైస్కూల్ విద్యార్థులు 43.3శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్ పాఠశాలల్లో సరస్వతీ విద్యా మందిరంలో 95.2 శాతం, శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు 93.6శాతం, ట్రినిటీ హై స్కూల్లో 93.3 శాతం, ఎస్ఎఫ్ఎస్ హై స్కూల్లో 92.8శాతం, విజ్ఞాన్ హై స్కూల్ 86.7శాతం ఉత్తీర్ణత సాధించడంపై ప్రతిభ కనపర చిన విద్యార్థులను ఎంఈఓ జయానాయక్ తో పాటు ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

**SREE MOOKAMBIKA MACC SOCIETY LTD.**
(Reg.No. AMC/ATP/DCO/2018/4817)
# 14-37-S6, Appu Residency, Raghuveera Lane, Kamala Nagar,
ANANTAPURAMU-515001. Ph :08554-297414
e-mail :sreemookabicamaccsocietyltd@gmail.com

**NOTICE** Date : 24-04-2025

The 7th Annual General Body Meeting of Sree Mookambika Mutually Aided Cooperative Credit Society Limited., Anantapuramu will be held at it's Registered Office, Premises bearing # 14-37, Shop No.6, Appu Residency, Raghuveera Lane, Kamala Nagar, Ananthapuramu on 21-05-2025 at 11 A.M. (Wednesday)

All the Members are requested to attend the Meeting. The Agenda items are

1) Presentation of Annual Report for the Year ending March 2025
2) To approve the Audited Balance Sheet, Profit & Loss Account together with Auditor's report for the year ended 31st March, 2025
3) To allocate net surplus over expenditures and reserves (already allocated as per bye-laws) for the year 2024-25 as per Bye-Law No. 44(f).
4) Appointment of Auditor for the Year 2025-26 and to fix their remuneration.
5) To elect the directors among the eligible members as per the bye-law-31.
6) To approve the budget for the year 2025-26.
7) To approve the raise of share capital and increase the number of Directors.
8) To consider the amendments of bye-laws if any and
9) Any other subject that may be placed before the General Body Meeting with the permission of the Chairman.

CHAIRMAN
Sree Mookabika MACC Society Ltd., Ananthapuramu.




## క్యాంపస్ డ్రైవ్ లో 22 మంది ఎస్వీ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ లో కళాశాలకు చెందిన 22 మంది తృతీయ సంవత్సరం విద్యార్థులు ఉద్యోగాలు పొందారని కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.క్యాంపస్ డ్రైవ్‌లో టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, కియా అనుబంధ సంస్థ అయినా గ్లోవిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ డా. సి.సోమశేఖర రెడ్డి అభినందించారు.ఈ క్యాంపస్ డ్రైవ్ లో కంపెనీ ప్రతినిధులు ఇమ్రాన్, ప్రశాంత్,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి. ప్రసాద్,ఏవో. శ్రీనాథ్, ప్లేస్మెంట్ అధికారి యస్.సాయిరామ్, తృతీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటు సారాను నిర్మూలించుటకు నవోదయం 2.0 కార్యక్రమం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** నాటు సారాను సమూలంగా నిర్మూలించుటకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమాన్ని బుధవారం తాడిపత్రి ఎక్సైజ్ పోలీసులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో తాడిపత్రి మండలం పరిధిలోని గదరగుట్టపల్లి, వెంకటంపల్లి, ఆలూరు, సజ్జలదిన్నె గ్రామాలలో అనుమానిత ప్రదేశాల్లో దాడులు నిర్వహించారు. అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాటు సారా వల్ల కలిగే అనర్థాలు, నవోదయం 2.0 కార్యక్రమం అవశ్యకతను గూర్చి వివరిస్తూ ఆయా గ్రామాల ప్రజలతో అవగాహన సదస్సులు నిర్వహించినట్లుసీఐ గడ్డం నాయుడు తెలిపారు.అనంతరం గ్రామ పెద్దలకు, ప్రజలకు 2.0 అవగాహన కరపత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తాడిపత్రి ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పది ఫలితాలలో బాలికలదే హవా

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించినది బాలికలే. కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ నేషనల్ స్కూల్ నందు కావ్య శ్రీ 590 మార్కుల సాధించింది. అలాగే లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బంగి నందిని 578 మార్కులు సాధించింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన అమ్మాయిలు ముందంజలో ఉన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించడం పై ప్రభుత్వ పాఠశాలలపై కూడా ప్రజలకు నమ్మకం ఏర్పడింది. పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా కష్టపడి చదువులు చెబుతున్నారు అనే భావన ఈ ఫలితాల మీద ఆధారపడి ఉంది. కనేకల్ మండల పరిధిలోని హనకనకల్ గ్రామం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు గణేష్ రెడ్డి 584 మార్కులు సాధించాడు. కనేకల్లు ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల నందు కురాకుల పిరదోస్ 567 మార్కులు సాధించింది. అలాగే కనేకల్ మండలం బ్రహ్మసముద్రం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన చాకలి సింధు 553 సాధించింది ఈ ఫలితాలపై ఆ పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తపరిచారు.



### పదవ తరగతి పరీక్ష ఫలితాలలో

## అగ్రస్థానంలో శ్రీ చైతన్య అనంతపురం జోన్ విద్యార్థులు

**596 మార్కులు సాధించిన ఆరుగురు విద్యార్థులు**

**విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించిన ఏజీఎం సుబ్బారెడ్డి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అనంతపురం జోన్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 6 మంది 596 మార్కులతో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచారని ఆ సంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. స్థానిక క్రమ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య స్కూలుకు చెందిన వి. రోహిత్ సాయి 596 మార్కులు, అనంతపురం -3 రెసిడెన్షియల్ క్యాంపస్ కు చెందిన కె. వికాస్ రెడ్డి 596 మార్కులు, అనంతపురం ఐపీఎల్ క్యాంపస్ కు చెందిన ఎస్. లక్ష్మీ చాతుర్య 596 మార్కులు, గుంతకల్లు -3 బ్రాంచ్ కు చెందిన దీక్షిత్ 596 మార్కులు, హిందూపురం బ్రాంచ్ కు చెందిన సి. శోభిక లక్ష్మి 596 మార్కులు, గోరంట్ల బ్రాంచ్ కు చెందిన పి. వివేకానంద రెడ్డి 596 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచారని తెలియజేశారు. అంతేకా కుండా నలుగురు విద్యార్థులు 595 మార్కులు, 590 కి పైన మార్కులు 56 మంది విద్యార్థులు సాధించారని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలోనే అత్యధిక మార్కులు సాధించి మరొకసారి శ్రీ చైతన్య స్కూల్ కీర్తి ప్రతిష్టలను జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఇనుమడింప చేశారని అన్నారు. ఇంతటి ఘన విజయంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలకు మరి ఏ విద్యాసంస్థ సాటి రాదని, మరొకసారి రుజువైందని తెలియజేశారు. ఈ విజయం సందర్భంగా విద్యార్థులకు కేక్‌కట్ చేసి, మిఠాయిలు పంచి విద్యార్థులతో విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, సమీనా ఖాన్, తబస్సుమ్, వెంకటేష్, నరేష్, పర్వీన్ భాను, నేత్రావతి, శాంత, శ్రీదేవి, రాధిక, కరీం, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణం, ఇర్షాద్, డీన్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్మా ఎట్ ది రేట్ క్యాస్ట్ ఫీలింగ్..

ప్లాస్మా బండారం వరుస కథనాలుగా పాఠకుల ముందుకు తీసుకొస్తాం...

- కులం బేస్డ్ అడ్మిషన్లతో చెలరేగిపోతున్న ఆ పార్ట్నర్..
- అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలంటూ హెచ్చరికలు ఎందుకో...
- ఈవినింగ్ ట్యూషన్స్ అంటూ వేధింపులు...
- కోట రాజస్థాన్ మెటీరియల్ పేరిట బడా మోసం...
- ఎప్పుడో వచ్చిన ర్యాంకులు వేసుకొని తాజా తప్పుడు ప్రచారం..
- అమ్మాయిల విషయంలో జరిగిన వివాదం కప్పిపుచ్చిన వైనం...
- వీర నూతన కళాశాల నిర్వహణకు అర్హులు...
- అడ్డదారిలో అనుమతులు తెచ్చుకునేందుకు కుటిల యత్నం
- 'మేజర్ న్యూస్' నిశిత పరిశీలనలో అనేక విషయాలు వెలుగులోకి..




**అనంతపురం మేజర్ న్యూస్ :** పేరు గొప్ప ఊరు దిబ్బ... అన్న చందంగా ఉంది అనంతపురం మూడవ రోడ్ లోని ప్లాస్మా అకాడమీ వ్యవహారం. కేవలం కోచింగ్ సెంటర్ పేరిట విద్యార్థులకు కళాశాల అయిపోయిన తర్వాత తరగతులు చెప్పాల్సిన ఈ మాజీ ( నారాయణ కళాశాల ) అయ్యవార్లు ధన దాహంతో తప్పుడు దార్లు తొక్కారు. తొక్కుతూనే.. ఉన్నారు. వినేందుకు వినసొంపుగా ఉన్న ప్లాస్మా అకాడమీ ని ఏర్పాటు చేసి విద్యార్థులను బురిడీ కొట్టిస్తున్నారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు జేఈఈ మెయిన్స్, ఐఐటి, నీట్ పేరిట వారి తల్లిదం డ్రుల కలలను క్యాష్ చేసుకుంటు న్నారు. అంతంత మాత్రమే ఉన్న ప్రైవేట్ కళాశాలతో జతకట్టి, హాజరు అక్కడ తరగతులు ఇక్కడ అన్న ఎడ్యుకేషన్ క్రైమ్ కు యదేచ్ఛగా పాల్పడుతున్నారు.

### కులం బేస్డ్ అడ్మిషన్లతో చెలరేగిపోతున్న ఆ పార్ట్నర్..

ప్లాస్మాలో ఉన్న అ పార్ట్నర్ కు కులం పిచ్చి తలకెక్కింది. ఇక్కడ అడ్మిషన్లు పొందాలన్నా అతని కులానికి చెందిన వారికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడు. అసలు దీంట్లో ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేయించడమే ఒక నేరమైతే.. మరి కులంబేసుడు వ్యవహారం ఇంకో కోణం. కళాశాల లేకున్నా ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఏ విధంగా తరగతులు నిర్వహిస్తున్నారో చెప్పాల్సిందే. ఇదంతా ఒక ఎత్తు అయితే అర్ధరాత్రి తనిఖీలంటూ విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ విషయం ఆకాడమీలో చదివిన ఏ పాత విద్యార్థిని అడిగిన ఇట్టే చెబుతారు. రాత్రి 11 నుండి ఉదయం 5 గంటల మధ్యలో ఏ సమయంలో అయినా వస్తామని ఏ హక్కుతో చెబుతున్నారు..?

### ఆ 'గుప్త' రహస్యం నేటి దినపత్రిక సూర్య చేతుల్లో..

ఇలా ఒకటా రెండా ప్లాస్మా.. వ్యవహారాలు అనేకం తవ్వే కొద్ది పుట్టలో పాముల్లా ఒక్కొక్కటి బయటికి పడుతూనే ఉన్నాయి. ఈ విధంగా ప్లాస్మా సాగిస్తున్న రాజస్థాన్, కోట మెటీరియల్ మోసం ఒకటి కాగా.. అమ్మాయిల విషయంలో జరిగిన వివాదం కప్పిపుచ్చున వైనం ( అత్యంత విశ్వసనీయ సమాచారం ) మరొకటి. ఎప్పుడో వచ్చిన ర్యాంకులు వేసుకుని తాజా తప్పుడు ప్రచారం ఇంకొకటి. ఇలాంటి వీరా.. రాప్తాడు వద్ద నూతన కళాశాల నిర్వహణకు అర్హులు..? అడ్డదారిలో అనుమతులు తెచ్చుకునేందుకు పన్నుతున్న కుటిల యత్నాలన్నీ మేజర్ న్యూస్ నిశిత పరిశోధనలో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

## కాశ్మీర్ లో ఊచ కోతకు నిరసనగా ముస్లిం సోదరుల కొవ్వొత్తుల ర్యాలీ




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కాశ్మీర్ పహాల్గామ్ లో భయంకరంగా ఉగ్రదాడికి 28 మంది పర్యాటక టూరిస్ట్ లు మృతి ఘటన దేశానికి చీకటి రోజు, ఇది పుల్వామా ఘటన కంటే పెద్ద దాడి హేయం అని కణేకల్లు ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రదాడి పర్యాటకుల పై అమానుష కాల్పుల లో బాధితులకు సంఘీభావంగా, మృతులకు ఘన నివాళి అర్పిస్తూ ఉగ్రవాదం నశించాలి అనే గట్టి నినాదంతో బుధవారం స్థానిక పట్టణంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి దిగువ వీధి నుండి ఆర్టీసీ బస్టాండ్ కూడలి దాక కొవ్వుత్తుల చేత బట్టి ఉగ్ర ఉన్మాద చర్యకు బ్యానర్ తో నిరసన చేపట్టారు. భూతల స్వర్గంగా తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్న కాశ్మీర్ ఘటన చీకటి నీడలను పడేసేలా సాగిన ఉగ్ర చర్య ఉన్మాదులను కఠినంగా శిక్షించే చర్యలు కేంద్ర ప్రభుత్వం తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం గల భారత దేశానికి ఔన్నత్యానికి ప్రమాద ముప్పు వాటిల్లితే యావత్తు భారతీయులంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పీకి పడేయాలని ప్రభుత్వానికి ముస్లిం ప్రజలు ఐక్యాంగా ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు.ం

## ఇతర రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుండీ వచ్చే రైళ్లలో డాగ్ స్క్వాడ్ ద్వారా విస్తృతంగా తనిఖీలు చేపట్టండి

**జిల్లా ఎస్పీ పి జగదీష్ ఆదేశాలు జారీ**



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఇతర రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుండీ వచ్చే రైళ్లలో డాగ్ స్క్వాడ్ ద్వారా విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో గుంతకల్లు ఒన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్ గుంతకల్లు రైల్వేస్టేషన్లో బుధవారం తెల్లవారుజామున తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా పోలీసులు రైళ్లలో తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో తర్ఫీదు పొందిన షైనీ జాగిలం ద్వారా గుంతకల్లు జంక్షన్ గుండా వెళ్లే రైళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు చేశారు. ఒడిస్సాలోని భువనేశ్వర్ నుండీ బెంగుళూరుకు గుంతకల్లు మీదుగా వెళ్లే ప్రశాంతి ఎక్స్ ప్రెస్ మరియు గుంతకల్లు జంక్షన్ గుండా అమరావతి, వాస్కోడిగామ రైలులో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కల్గకుండా ఈ తనిఖీలు కొనసాగాయి. గంజాయి, అక్రమ మద్యం రవాణా జరుగకుండా లోతుగా చెక్ చేశారు. అనుమానాస్పదులు, వారి లగేజీలను షైనీ జాగిలం ద్వారా లోతుగా తనిఖీ చేశారు.

# నేడు శ్రీ సత్యసాయిబాబా ఆరాధన ఉత్సవాలు..

## నారాయణ సేవకు సిద్ధమైన స్టేడియం..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో గురువారం శ్రీ సత్య సాయి బాబా ఆరాధన ఉత్సవాలు జరగనున్నాయి. 2011లో శ్రీ సత్య సాయి బాబా శివైక్యం చెందగా అప్పటినుంచి ఏప్రిల్ 24వ తేదీన ట్రస్ట్ వర్గాలు ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగా గురువారం పుట్టపర్తి ప్రశాంతి నిలయం తో పాటు హిల్ వ్యూ స్టేడియంలో ఆరాధన ఉత్సవాలు నిర్వహణకు ట్రస్ట్ వర్గాలు ఏర్పాటు చేశాయి. గురువారం ఉదయం 8 గంటలకు సాయి కుల్వంత్ సభ మందిరంలో బాబా ఆరాధన ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అనంతరం హిల్ వ్యూ స్టేడియంలో నారాయణ సేవ నిర్వహించనున్నారు. నారాయణ సేవలో భాగంగా పుట్టపర్తి తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అన్న వస్త్రాలను పంపిణీ చేయనున్నారు. నారాయణ సేవను పురస్కరించుకొని హిల్ వ్యూ స్టేడియంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా భారీకేట్స్ ఏర్పాటు చేసి అన్న వస్త్రాల పంపిణీకి సిద్ధం చేశారు. ఆరాధన ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో భక్తులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహణకు సిద్ధమయ్యారు.

# వైసిపి పాలనలో మున్సిపాలిటీలో మితి మీరిన అవినీతి అక్రమాలు

**అభివృద్ధిని పట్టించుకోక అక్రమాలకు పాల్పడిన వైసిపి**

**బడ్జెట్ సమావేశం నిర్వహిం చుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు**

**అవిశ్వాస తీర్మానం కు మద్దతు పలికిన వైసిపి మెజారిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు**

**వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మాటలు సిగ్గు చేటు**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**



**కదిరి, మేజర్ న్యూస్ :** గత వైసీపీ పాలనలో మున్సిపాలిటీలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, అభివృద్ధిని పట్టించుకోక అక్రమాలకు పాల్పడిన వైసిపి మున్సిపల్ చైర్ పర్సన్ పై కౌన్సిల్ సభ్యులు అందరూ కలిసి అవిశ్వాస తీర్మానంను కౌన్సిలర్లు ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా పరిపాలన సౌలభ్యం లేని పరిస్థితు లు కదిరి మున్సిపాలిటీ లో నెలకొన్నాయని, మున్సిపల్ సమావేశాలు నిర్వహించకపోవడం దౌర్భాగ్యం అన్నారు. బడ్జెట్ సమావేశం నిర్వహించు కోలేని పరిస్థితుల్లో ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మున్సిపాలిటీలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలు వైసీపీ సొంత పార్టీ కౌన్సిలర్లు పరిష్కరిం చలేకపోయారని తెలిపారు. అవిశ్వాస తీర్మానంకు మద్దతు పలికిన వైసీపీ మెజారిటీ సభ్యులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు అని తెలిపారు. నియోజకవర్గంలో కేంద్ర బిందువుగా కదిరి మున్సిపాలిటీ ఉందని, అయితే పరిపాలన సౌలభ్యం లేనటువంటి పరిస్థితిలోకి మున్సిపాలిటీ నెట్టబడిందని తెలిపారు. చైర్ పర్సన్ ను మార్చాలని గతంలోనే కౌన్సిలర్లు పేర్కొన్న కూడా మీ చేతగాని తనం, మూర?త్వం కారణం గానే చైర్మన్ కొన సాగించారని, నేడు అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధికి నోచుకొని మున్సిపాలిటీగా మారిందని విమర్శించారు. వైసీపీ కౌన్సిలర్లు కూడా ముందుకొచ్చి మా వార్డులు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో మద్దతు పలకడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారని అలాగే కదిరి మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో కౌన్సిలర్లు అంత ఏకాభిప్రాయానికి అవిశ్వాస తీర్మానం పెట్టడం జరిగిందని, కూడా అభివృద్ధిని కోరుకుం టున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీకి 15 ఆర్థిక సంఘం నిధులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. వచ్చే పది నెలల్లో మున్సిపాలిటీలో అభివృద్ధి ఏ విధంగా చేపడుతున్నది ప్రజలందరూ చూస్తారని వివరించారు.కౌన్సిలర్లు అమ్ముడు పోయారని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. జగన్మోహన్ రెడ్డి మాటలు తమాషా వ్యవహారంగా ఉన్నాయని ఆరోపించారు. గతంలో మున్సిపాలిటీలకు 2000 కోట్లు నిధులు తీసుకొచ్చిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ఈ విషయాన్ని గుర్తించు కోవాలని హితువూ పలికారు.

కూటమి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని ఈ విషయాన్ని గ్రహించి వైసీపీ మెజారిటీ సభ్యులు మద్దతు పలికారని వారందరికీ ప్రత్యేక మైన ధన్యవాదాలు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. త్వరలోనే మున్సిపల్ చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ ల ఎన్నిక ఉంటుందని అందరూ కూర్చొని చర్చిస్తామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హవా

**లేపాక్షి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం పదవ తరగతి పరీక్షా ఫలితాలను విడుదల చేయడం జరిగింది. అంబేద్కర్ గురుకుల విద్యాలయం విద్యార్థి యస్. తరుణనాయక్ 582 మార్కులు, లయోలా పాఠశాల విద్యార్థి 577 మార్కులు, ఏపి గురుకుల పాఠశాల విద్యార్థి సతీష్ కుమార్ 570 మార్కులు సాధించారు. అంతేకాకుండా వీరితో పాటు మరో 7 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాదించారని ఎంఈఓ నాగరాజు తెలిపారు. అయితే ఎంజేపిఏపి పాఠశాలలో 97.4 శాతం, అంబేద్కర్ గురుకుల విద్యాలయం 97.44, కస్తూరిభా బాలికల విద్యాలయం 95, లయోలా పాఠశాల 87. ఎన్విస్ఆర్ పాఠశాల 3976, కొండూరు జెడ్పీ పాఠశాల 67.5, చోళసముద్రం జెడ్డి పాఠశాల 64, శిరివరం జెడ్పీ పాఠశాల 80, లేపాక్షి జెడ్పీ పాఠశాల 68, పులమతి జెడ్పీ పాఠశాల 68,57, కల్లూరు జెడ్పీ పాఠశాల 69.36, లేపాక్షి ఉర్దు పాఠశాల 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన ఏపీఆర్ఎస్ కొడిగెనహళ్లి విద్యార్థులు



**పరిగి మేజర్ న్యూస్:** మార్చి – 2025 లో నిర్వహించిన ఎస్ఎస్ సి 2025 పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ఇద్దరు ఏపీ ఆర్ఎస్ కొడిగెనహళ్లి విద్యార్థులు 595 594 , 593 మార్కుల తో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో శ్రీ సత్య సాయి జిల్లాలో మొదటి మూడు ర్యాంకులను సాధించారు. మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు వరుసగా 595,595,594,594,593,592,591,590,590, మార్కులతో విజయభేరి మ్రోగించారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడా ప్రతిభ కనబరిచిన పదిమందిలో 5 మంది ఉన్నారు.విద్యార్థులను ఏపీఆర్ఎస్ ప్రిన్సిపల్ మురళీధర్ బాబు అభినందించారు.

# కస్తూరిబా పాఠశాలలో మెరిసిన ఆణిముత్యాలు ...



**గార్లదిన్నె మేజర్, న్యూస్:** పదో తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా బాలిక విద్యాలయం నందు 2024 -25 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి విద్యార్థులు 36 మంది పరీక్షలు రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ నాగ సత్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 578/600 మార్కులతో ఎం. కావ్య గార్లదిన్నె మండలం టాపర్గా నిలిచింది. రెండవ స్థానంలో అమూల్య 519 /600, మూడవ స్థానంలో ఏ. భారతీ 502 సాధించారని ఆమె తెలిపారు. మండలంలో ఉత్తీర్ణత టాపర్ జాబితాలో కావ్యకిస్థానం లభించడం పట్ల ప్రిన్సిపల్ ఆనందం వ్యక్తం చేశారు . అదేవిధంగా రెండవ స్థానంలో 519 మార్కులతో పాఠశాల టాపర్ గా నిలిచింది. వీరంతా పేద కుటుంబాల నుండి వచ్చిన సరస్వతి ఆణిముత్యాలని కస్తూర్బా పాఠశాలలో ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతో ఆర్థిక భరోసా ఇస్తుందని అన్నారు. చదువులోనే కాకుండా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో కూడా పిల్లలకు ఉన్నతమైన కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ప్రతీ తల్లిదండ్రులు తన పిల్లల ఉన్నతమైన ఉజ్వల భవిష్యత్ కోసం కస్తూరిబా పాఠశాలలో చేర్పించే విధంగా ఆలోచన చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ నాగ సత్య విజ్ఞప్తి చేసారు.

# పదో తరగతిలో మెరిసిన అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలం బురకాయల కోట బిఆర్జెసి పాఠశాల విద్యార్థిని కదిరి స్వాతి 531 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ములకల చెరువు మండలంలోని పాఠశాలలో దుగసాని వారి పల్లి గ్రామానికి చెందిన కదిరి భాస్కర, జయరాణి ల కుమార్తె స్వాతి. గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించడం పై ఆపాఠశాల ప్రిన్సిపాల్ పి. సుభాషిణి, ఉపాధ్యాయులు బి.సంపూర్ణమ్మలు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరింతగా విద్యలు రాణించాలని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు కొనియాడారు. అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని స్వాతిని తల్లిదండ్రులతోపాటు బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు హర్ష వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.


# పదిలో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించిన నేసే జోష్ణవి



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో తనకల్లు మండలం దుగినేపల్లి గ్రామానికి చెందిన నేసే గోవర్ధన్ కుమార్తె నేసే.జోష్ణవి 576 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. కదిరి పట్టణంలోని శ్రీ వాల్మీకి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు విద్యను అభ్యసిస్తూ అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించడం పై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పది ఫలితాల్లో హరీష్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

## వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థ




**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధి లోని ఎరుకలవాం డ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ స్కూల్ విద్యా ర్థులు బుధవా రం వెలువడిన పది ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి కదిరిలో మొదటి స్థానం దక్కించుకున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.ఎస్. కిరణ్ తెలిపారు. టి. చరణ్ 600 గాను 584 మార్కులు, ఎస్. శరణ్య 583 మార్కులు, కె. శ్రీజారెడ్డి 582 మార్కులు సాధించి స్కూల్ టాపర్లుగా నిలిచారు. 500 మార్కులకు పైగా 34 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించారని, పై చదువుల్లో కూడా బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులకు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు.

# విద్యార్థులను అభినందించిన షిరిడి సాయి పాఠశాల చైర్మన్



**కదిరి, మేజర్ న్యూస్ :** పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పట్టణంలోని అడపాల వీధిలో ఉన్న షిరిడి సాయి పాఠశాల విద్యార్థులను పాఠశాల చైర్మన్ పసుపులేటి సురేష్ బాబు అభినందనలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ షిరిడి సాయి పాఠశాల స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుక కార్యక్రమం సైతం నిర్వహించారు. 30 సంవత్సరాల నుంచి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగాలలో తెలిపిన ఘనత విద్యా సంస్థ కె దక్కిందని వివరించారు. పాఠశాలల్లో చదివిన పూర్వం విద్యార్థులకు ప్రస్తుతం డాక్టర్స్ గా ఇంజనీర్లుగా , రెవెన్యూ ఉద్యోగాలలో స్థిరపడ్డారని తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా నే పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా తల్లిదండ్రులను ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'పది'లో టాపర్లుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**-590మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన గోరంట్ల బాలికల విద్యార్థిని గగనేశ్వరి**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** 2025 టెన్త్ పరీక్ష ఫలితాలు బుధవారం విడుదల కావడంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా గోరంట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని గగనేశ్వరి 600/590 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిందనీ మండల విద్యాధికారి జాన్ రెడ్డప్ప మీడియాకు తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 10 పరీక్ష ఫలితాలలో 73.29 శాతం, ఉత్తీర్ణత సాధించిందన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ బూదిలి హై స్కూల్ 45.76 శాతం, జిల్లా పరిషత్ మల్లాపల్లి హైస్కూల్ 85.19 శాతం, జిల్లా పరిషత్ మండలపల్లి హైస్కూల్ 51.72 శాతం, జిల్లా పరిషత్ పాలసముద్రం హైస్కూల్ 63.38 శాతం, జిల్లా పరిషత్ పూలేరు హై స్కూల్ విద్యార్థులు 65.96 శాతం, జిల్లా పరిషత్ వానవులు హై స్కూల్ 53.85 శాతం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు 59.05 శాతం, జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ విద్యార్థులు 72.22 శాతం, ఆంధ్ర ప్రదేశ్ గురుకుల పాఠశాల విద్యార్థులు 74.29 శాతం, కస్తూరిబా గాంధీ గిరిజన బాలికల పాఠశాల విద్యార్థులు 68. 75 శాతం, ఉత్తీర్ణత సాధించగా ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయిలో 64.26 శాతం, ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే ప్రైవేట్ పాఠశాల విద్యార్థులలో టెన్త్ పరీక్ష ఫలితాలలో గ్రేట్ వే హై స్కూల్ విద్యార్థులు నూరు శాతం నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు 98.00 శాతం, న్యూ మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు 100 శాతం, ఎస్ కే ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు 89.29 శాతం, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు 100 శాతం, శ్రీ శాంతినికేతన్ పాఠశాల 100 శాతం, శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు 98.78 శాతం, ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు 91.11 శాతం, ఉత్తీర్ణత సాధించగా ప్రైవేట్ పాఠశాలలు గోరంట్ల మండలంలో 97.66 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పది పరీక్ష ఫలితాలను అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు జాన్ రెడ్డప్ప, గోపాల్ తో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతిభ కనబరిచిన పాఠశాలలకు అభినందనలు తెలిపిన ఎంఈఓలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షా ఫలితాలు విడుదలలో భాగంగా ధర్మవరం మండలంలో ఆరు పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఎంఈఓలు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో ప్రియదర్శని పాఠశాల పి. శ్రావణి అత్యధికంగా 596 మార్కులు సాధించిందని, తర్వాత పిసిఎంఆర్, కాకతీయ పాఠశాలలలో చదువుతున్న యు విష్ణు 595 మార్కులు సాధించడం జరిగిందన్నారు. తదుపరి ప్రభుత్వ మున్సిపల్ బి ఎస్ ఆర్ పాఠశాల బాలుర ఉన్నత పాఠశాలలో గు॥ర మనోజ్ కుమార్ 594 మార్కులు సాధించడం సాధించి మున్సిపల్ పాఠశాలలో మొదటి స్థానంలో ఉన్నారని తెలిపారు. అదేవిధంగా 593 మార్కులు సాధించి రెండవ స్థానం, 590 మార్కులతో యు ఓబులేసు మూడవ స్థానం సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల హెడ్మాస్టర్ లను ప్రత్యేకంగా అభినందిస్తూ, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండలంలోని ఎంజెపి రేగాటిపల్లి పాఠశాల 94 శాతము సాధించి మొదటి స్థానంలో ఉందని, తర్వాత కేజీబీవీ పాఠశాల 86 శాతము, బి ఎస్ ఆర్ బాలుర పాఠశాల 76 శాతము సాధించడం జరిగిందన్నారు. ఇంతటి ఘనత సాధించిన ఆయా పాఠశాల హెడ్మాస్టర్లకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధి సిబ్బందికి సన్మానం



**తాడిమర్రి ,మేజర్ న్యూస్** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది మంది ప్రజలకు సేవలు అందించిన ఉపాధి సిబ్బంది బదిలీపై వెళ్లడంతో వారికి కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీడీవో రంగారావు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా కూలీలకు నేరుగా కూలి మొత్తం డబ్బులు వారి ఖాతాలో జమ చేయడంలో ఉపాధి సిబ్బంది సేవలు గణనీయమని పేర్కొన్నారు ఇందులో ఏపీఓ సంజీవరెడ్డి సేవలు మర్చిపోలేనివి అన్నారు వారు ఆయనతోపాటు టెక్నికల్ అసిస్టెంట్అశోక్ టీసీ నాగార్జున. రమేష్. జనార్దన్. ప్రసాద్.బదిరి. కార్యాలయ సిబ్బందిసే వలు ఉన్నాయన్నారు. విరందరికి సాలవా లు కప్పి పూలమాలలు వేసి సన్మానం చేశారు . నూతనంగా వచ్చి న వారికీ స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ విజయ శేఖర్ నాయుడు పంచాయతీ కార్యదర్శులు రిజ్వాన బేగం , నారాయణస్వామి , పరమేష్ ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి హామీ సిబ్బంది కార్యాలయ సిబ్బంది ప్రతాప్ ప్రస్తుత ఏపీవో అనిల్ కుమార్ రెడ్డి ఎంఆఓ కృష్ణమోహన్ ప్రతాపు వెంకటకృష్ణ పలు గ్రామాల నుంచి ఏపీవో సంజీవరెడ్డి అభిమానులు పాల్గొనారు

## సత్తా చాటిన మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు

**- హెడ్మాస్టర్ మేరీ వర కుమారి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తమ సత్తాను చాటడం జరిగిందని హెడ్మాస్టర్ మేరీ వర కుమారి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో 80 మంది పరీక్షలు రాయగా 58 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు. ఇందులో పి సహస్ర 576 మార్కులు, ఎన్. భవిత 574 మార్కులు, బి. సిరి చందన 569 మార్కులు రావడం జరిగిందన్నారు. అంతేకాకుండా 500 మార్కులకు పైగా 14 మంది విద్యార్థులు తేవడం జరిగిందని తెలిపారు. దీంతో మా పాఠశాల 73 శాతము సాధించడం జరిగిందన్నారు. తదుపరి ఉత్తీర్ణత చెందిన, ప్రతిభ కనపరిచిన విద్యార్థినీలకు హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ అందరూ అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్సీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

**-ఎంపిడిఓ నరేంద్ర కుమార్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్ సి కార్పొరేషన్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరమునకు ఎస్ సి కులములవారిలో కార్పొరేషన్ ద్వారా పైన తెలిపిన విధంగా బ్యాంకుల వారీగా టార్గెట్లను నిర్దేశించినట్లు ఎంపిడివో నరేంద్ర కుమార్ తెలిపారు. కావున మండలంలోని ఆసక్తి కల వారు ఎస్సీ కార్పొరేషన్ లో రుణాల కోసం వెంటనే దరఖాస్తులు చేసుకొని కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## ప్రభుత్వ భూముల పరిరక్షణ అందరి బాధ్యత

**-రెవిన్యూ, పంచాయతీ అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ మహేశ్ .**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ప్రభుత్వభూముల పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్డీఓ మహేశ్ సూచించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి టాస్క్ ఫోర్స్ టీం అధికారులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ... డివిజన్ పరిధిలోగల ప్రభుత్వ భూములను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిది అన్నారు. ఇందుకు సంబంధించి పలు శాఖల నుంచి సూచనలు, సలహాలు, పిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించుకోవడానికి తీసుకోవాల్సినజాగ్రత్తల గుంచి ఆర్డీఓ చర్చించారు. ఈ కార్యక్రమం లోడివిజన్ పరిదిలోని పంచాయతీ అధికారి, పోలీసు అధికారులు, రెవిన్యూ, ఇరిగేషన్, దేవాదాయ శాఖ అదికారులు పాల్గొన్నారు.

## శ్రీ టీచ్ పాఠశాల విద్యార్థుల విజయ దుందుభి



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ టీచ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎస్ ఎస్ సి విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. 2024 – 25 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 33మంది విద్యార్థులకు గాను 32మంది విద్యార్థులు 96% ఉత్తీర్ణతతో మండలంలోని మొదటి స్థానం సాధించారని ప్రధాన ఉపాధ్యాయుడు ఆర్కే తిమ్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. పి తేజస్విని 587, బి వందన 580, ఇ రోహిత్ గౌడ్ 572, కే ఎల్ నవ్య 568, వి రష్మీ 562, కే సిద్ధార్థ 557, ఎల్ హర్షిత 552 మార్కులతో మండలంలోని ప్రథమ, ద్వితీయ, తృతీయ, స్థానాలు దక్కించుకున్నారని ఆయన తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయానికి దోహదపడిన అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలిపారు.

## పదిలో సత్తా చాటిన నసనకోట బీసీ గురుకుల బాలికల పాఠశాల

**68 మంది విద్యార్థులకు 500 పైన మార్కులు..**




**రామగిరి మేజర్ న్యూస్** పదవ తరగతి ఫలితాల్లో రామగిరి మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. అత్యధికంగా 98.2% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అమీనా బేగం తెలిపారు. మా పాఠశాల కు చెందిన శ్వేత అత్యధికంగా 582 మార్కులను సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే పాఠశాల నుంచి మొత్తం 117 మంది విద్యార్థులు పరీక్షలను రాయగా అందులో 68 మంది విద్యార్థులకు 500 పైన మార్కులు వచ్చినట్లు ఆమె సంతోషాన్ని వెలిబుచ్చారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ చరవాణి ద్వారా అభినందించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు చరవాణి ద్వారా మాట్లాడుతూ మేము ఇంత మంచి ఫలితాలు సాధించడానికి మా పాఠశాలకు అన్ని సౌకర్యాలు అందించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు ప్రిన్సిపాల్ అమీనా బేగం కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. మంచి ఫలితాలను సాధించడానికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు.

## చెరువులో పెద్ద ఎత్తున చేపల మృతి

**- విష ప్రయోగం అంటూ పలువురు అనుమానాలు**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సానివారి పల్లి చెరు వులో బుధవారం పెద్ద ఎత్తున చేపల మృతి చెంది దుర్వాసన వస్తున్న విషయాన్ని గ్రామస్తులు గుర్తించి, వీటిపై పల్ అనుమా నాలు వ్యక్తం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నా యి.స్థానిక చెరువులో బుధవారం పెద్ద ఎత్తున చేపలు మృతి చెంది దుర్వాసన వెదజల్లుతున్న దానిని గుర్తించిన గ్రామస్తులు గ్రామంలో ఈ విషయమై చర్చిం చారు. గత వైకాపాలనలో చెరువులో పెద్ద ఎత్తున చేపలు వదలడం జరిగిందని ప్రస్తుతం ఆ చేపలు కేజీ నుండి రెండు కేజీల వరకు తూకం ఉన్నాయ న్నారు. ఈ చేపలపై ఆధారపడి పలు కుటుంబాలు జీవ నోపాధి సాగిస్తు న్నాయని చేపల మృతితో ఆ కుటుంబాలు జీవనోపాధి కోల్పోవడం జరిగిందన్నారు. గిట్టని వారు చెరువులోని చేపలపై విష ప్రయోగం చేసి ఉంటా రని తద్వారా పెద్ద ఎత్తున చేపలు మృతి చెందాయని వారు అనుమానం వ్యక్తం చేశారు. మత్స్యశాఖ అధికారులు వీటిపై తగు చర్యలు తీసుకోవాలని చేపల మృతి కారణాలు తెలపాలని వారు కోరారు. విష ప్రయోగం జరిగిన నీటిని మేకలు, గొర్రెలు పశువులు త్రాగిన పెద్ద ఎత్తున ప్రమాదం సంభవించేదని వారి ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సైతం ఇటువంటి సంఘటన జరిగినట్లు వారు గుర్తు చేశారు, ఈ దురాగతకానికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరారు.

స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర అంటారు.. కానీ

# చెత్త బండ్లను నిరూపయోగంగా వదిలేశారు

## గ్రేడ్ బి1 పంచాయితీ కార్యదర్శి



**పరిగి మేజర్ న్యూస్:** ప్రతి రోజు ఇంటి ఇంటి నుంచి చెత్త సేకరించమంటే చెత్త బండి నే చెత్తలో పడేసిన వైనం ఒకవైపు ప్రభుత్వ ప్రాథమిక అజెండా గ్రామాలలో పారిశుధ్యము ఒకటి. అదేదో మారుముల గ్రామం కాదు మండల హెడ్ క్వాటర్స్ లో ఇలా చేస్తే ఎలా సచివాలయం పక్కనే ప్రభుత్వం ఇచ్చిన చెత్తబండి నిరూపయోగం గా పడి ఉంటే ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చెయ్యద్దు అని తెలియజేయాల్సిన కార్యదర్శి వారే ప్రభుత్వ నిధుల లకి విధులు కీ తుట్లు పొడుస్తున్నాడు . స్వచ్ఛ భారత్ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర వంటి కార్యక్రమాల ద్వారా పరిగి హెడ్ క్వార్టర్స్ లో పూర్తిస్తాయిలో అమలు కావడం లేదు. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం జరుగుతుంది. యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పరిశుభ్రత కోసం ఇక్కడ సిబ్బంది రేయింబవళ్లు శ్రామిస్తున్నా స్వచ్ఛతపై ఆశించిన ఫలితాలను సాధించలేకపోతున్నారు. పైడేటి సర్కిల్ ఉన్న దుకాణాలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు చికెన్ మటన్ స్టాళ్లు వ్యర్థలు పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలే ఈ పరిస్థితికి ప్రధాన కారణం. దీంతో పలు చోట్ల ప్రజారోగ్యం ప్రశ్నర్థకంగా మారింది. ప్లాస్టిక్ వినియోగం అనర్థమని తెలిసినా అధికార యంత్రాంగం పలు చోట్ల తమకేమీ పట్టనట్లే వ్యవహరిస్తున్నారు. అయితే అనేక మంది వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లలో చెత్తను నింపి రోడ్లపై వేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ ను ఎక్కువగా వాడుతున్నారు. పలు ప్రాంతాల్లో డ్రెయినేజీలు ప్లాస్టిక్ వ్యర్థాలతో దర్శనమిస్తున్నాయంటే పరిస్థితి ఉందొ అర్థం చేసుకోవచ్చు. ఒక్క పరిగిలోనే దాదాపు 3 లక్షలకు పైగా ప్లాస్టిక్ కవర్లు, ఇతర నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు ఒక రోజులో వినియోగం అవుతున్నట్లు ఓ అంచనా, హెూటళ్లు, పళ్ళ దుకాణాలు, బడ్డి కోట్లులలో ఎక్కువగా వినియోగిస్తున్నారు.ఇవన్నీ మరుసటి రోజుకు చెత్తగా మారుతున్నాయి. డ్రెనేజీల్లోకి చేరి చెత్తగా మారి కాలుష్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. అయితే ఇటీవలే ఇన్చార్జ్ ఎంపీడీవో అశ్వత్తప్ప విధులు నిర్వహిస్తున్నారు. అయితే మండల హెడ్ క్వార్టర్స్ లో పర్యటించకపోవడం . గతంలో కార్యాలయంలోనే ఏవో గా పని చేస్తున్నారు తెలిసిన అధికారే కావడంతో పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాడా అనే అనుమానం ప్రజలు ఉదయం ఆరుగంటల సమయంలో అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు.

## మధుడి పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మధుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. వి. చందన 586 మార్కులు సాధించి మండల టాపర్ గా, ఎస్.నేహా రెడ్డి 581 మార్కులు సాధించి మండల సెకండ్ టాపర్ గాను, కె.విశ్వనాథ్ 569 మార్కులు సాధించి మూడవ మండల టాపర్ గా నిలిచారు. అదేవిధంగా వై. నందు శ్రీ 564, మార్కులు మనోజ్ 557 మార్కులు, దర్శిని 550 మార్కులు,ప్రణీత్ 548 మార్కులు, సి.లక్ష్మీ 530 మార్కులు, జే. విశ్వనాథ్ 522 మార్కులతో అత్యధిక మార్కులు సాధించిన వారిలో ఉన్నారు. మధు డి పాఠశాలలో మొత్తం 60 మంది పరీక్ష రాయగా 45 మంది ఉత్తీర్ణులై 15 మంది ఫెయిల్ అయి 75 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మండల ప్రజలు స్నేహితులు విద్యార్థులను అభినందించారు.

## పదవ తరగతిలో 63.5 శాతం ఉత్తీర్ణత

**నల్లచెరువు, మేజర్ న్యూస్** రాష్ట్ర విద్యాశాఖ వెల్లడించిన పదవ తరగతి పరీక్ష ఫలి తాలు మండల వ్యాప్తంగా 251 మంది పరీక్షలకు హాజరు కాగా 180 మంది ఉత్తీర్ణత చెందినట్లు మండల విద్యాశా ఖధికారి ఎంఈఓ తిరుపాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 593 మార్కులతో మండల టాపర్ గా సాధిక నిలిచింద న్నారు. మండలంలో 63.5% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు.

## పదవ తరగతి లో మండల టాపర్ గా తేజస్విని. .



**మడకశిర,మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న టిఆర్ తేజస్విని బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 600 కు గాను 579 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా తేజస్విని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థిని కి అభినందనలు తెలిపారు.

## వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని బోయ వీధిలో జ్యోతి అనే వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. విషయం తెలుసు కున్న వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## 25న విష్ణు సహస్ర నామ పారాయణం, శ్రీనివాస కళ్యాణం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని వేమన టెలిఫోన్ భవన్ సమీపంలోని శిరిడి సాయిబాబా మందిరంలోని సెల్లార్ లో ఉన్న ద్వారకామాయి ధ్యాన మందిరంలో ఈనెల 25న ఉదయం 9 గంటల నుండి విష్ణు సహస్రనామ పారాయణం, ఉదయం 10 గంటల నుండి శ్రీదేవి, భూదేవి సహిత శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నట్లు షిరిడి సాయిబాబా సేవా సంఘం ఆలయ కమిటీ అధ్యక్షులు జయచంద్ర చౌదరి, కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తాదులు తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుని... తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## పదవ తరగతి లో సాధన స్కూల్ విద్యార్థుల హవా




**కదిరి, మేజర్ న్యూస్:** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పట్టణంలోని సాధన హై స్కూల్ విద్యార్థులు తమ హవా కొనసాగించారు. పాఠశాల లోని మేఘన అనే విద్యార్థిని 592/600 మార్కులు సాధించింది. అలాగే ఎన్. నిహారిక 590, ఎస్ . బాలాజీ 981, భి. లిఖిత 580, సీమ అప్సిం 579, చరణ్ 577, చైతన్య లహరి 577, ప్రణీత 576 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. అలాగే 500కు పైగా మార్కులతో 48 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష, కరస్పాండెంట్ గౌస్ పీర్ తెలిపారు. ఉత్తమ విద్యా బోధనతో తమ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని, అలాగే తమకు సహకారం అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు సైతం అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో కదిరి నారాయణ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం




**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని పదవ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నారాయణ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిం చారు. విద్యార్థిని మసీరా 595/600 మార్కులు సాధించి నట్లు ప్రధానోపాధ్యాయులు సర్ఫరాజ్ ఖాన్ తెలియజేసి అభినందించారు. అలాగే కౌశిక 594 మార్కులు, భవ్య 594 మార్కులు, కసిష్ 594 మార్కు లు, సఫియా 592 మార్కులు, సుస్మిత 591, అక్షిత 591, వర్షిత్ 590 మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థు లకు పాఠశాల సిబ్బంది అభినం దించారు. పాఠశాలలో 137 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 101 మంది విద్యార్థిని విద్యార్థులు 500 పై చిలుకు మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. 550 మార్కులు పైన మార్కులు సాధించిన 58 మంది విద్యార్థిని విద్యార్థులు సాధించా రని ప్రిన్సిపల్ పేర్కొ న్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థు లకు ప్రిన్సిపాల్ తో పాటు ఏజీఎం రమేష్ బాబు, కోఆర్డినేటర్ ప్రేమ్ సాగర్, అకాడమిక్ డీన్ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రోగ్రామ్ ఇంచార్జ్ రెడ్డి హరితఏవో జక్రియ, వైస్ ప్రిన్సిపాల్ నియా మత్, సుధాకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## పదవ తరగతి ఫలితాల్లో బ్లూ మూన్ విద్యార్థుల ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన చైర్మన్ మంచి శివశంకర్



**కదిరి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో కదిరి పట్టణ సమీపంలో ఉన్న బ్లూ మూన్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫలితాలలో ప్రతి ముగ్గురు విద్యార్థుల్లోనూ ఇద్దరు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో బ్లూ మూన్ విద్యా ర్థులు ప్రతిభ చాటతో మరోసారి చరిత్ర సృష్టించారు. పాఠశాలలో శరత్ కుమార్ రెడ్డి 589/600 మార్కులు గాను స్కూల్ టాపర్ గా నిలవడం జరిగింది. అత్యుత్తమ మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మంచి శివశంకర్ అభినందనలు తెలియజేశారు. అలాగే ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపా ధ్యాయ బృందానికి సహకరించిన తల్లిదండ్రులకు చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతి ఫలితాలలో వాల్మీకి స్కూల్ విద్యార్థులు విజయ ఢంకా




**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కదిరి పట్టణంలోని శ్రీ వాల్మీకి హై స్కూల్ విద్యార్థులు విజయ డంకా మోగించారు. పాఠశాలకు చెందిన సి. పూజిత 597/600, జస్మిత 594, జాహ్నవి 593, ఫైజా 592, దీపిక 592, వైష్ణవి 592, ధను శ్రీ 591 చేతన్ శర్మ 590, పార్థివ్ 590 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని, అలాగే పదిమంది విద్యార్థులు 590కు పైగా మార్కులతో, 32 మంది విద్యార్థులు 580 పైగా మార్కులు, 130 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా, 263 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పవన్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డిలు అభినందనలు తెలియజేశారు.

## పదిలో చరిత్ర తిరగ రాసిన సాయి తేజ స్కూల్ విద్యార్థులు




**కదిరి, మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతి సంవత్సరం సాయి తేజ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరుగుతోంది. బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని పూల బజార్లో ఉన్న సాయి తేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు చరిత్ర తిరగరాశారు. పాఠశాలకు చెందిన విద్యార్థి షేక్ 570/600 మార్కుల తో ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే షేక్ ఇమామ్ హబీబ్ 557, కోలార్ అన్సర్ అలీ 540, సునీల్ కుమార్ 538, సాయి అపరూప గుప్తా 518, సయ్యద్ అబ్దుల్ నహీద్ 517, కటిక షేక్ మదిహా 508, షేక్ పాటెగ్ర్ నేహా నిషత్ 508, షేక్ అతీయ 507, షేక్ షామీరా498, మహమ్మద్ అర్షద్ అలీ 481, షేక్ మిస్బా 471, మహమ్మద్ ఉస్మాన్ 464, కీర్తన 459, అఫ్ఫాన్ 457, లావణ్య 444, తహసీన్ 440, ఆయేషా 440, సోహెబ్ 436, అలిమా 432, నిహారిక 403, జయనాథ్ 368, రోహిత్ 317 మార్కు లు సాధించారని, ప్రతి విద్యార్థి ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ బి.కృష్ణమూర్తి తెలిపారు. తల్లిదం డ్రుల సహకారం ఉపాధ్యాయుల ఉత్తమ బోధలతో తమ పాఠశాల విద్యార్థులు మరోసారి ఉత్తమ ఫలితాలు సాధ్యమైనట్లు పేర్కొన్నారు.

## కి"లేడీ"
# బ్లాక్ మెయిలింగ్

**-బాలిక న్యూడ్ వీడియోలు బయటపెడతానంటూ లక్షల రూపాయలు వసూలు**
**-ఫిబ్రవరి 12న డీజీపీకి ఫిర్యాదు చేసిన బాధితులు**
**-బ్లాక్ మెయిలింగ్ కేసులో పురోగతి ఏది..?**
**-జిల్లా ఎస్పీ న్యాయం చేయాలని కోరుతున్న బాధిత దంపతులు**



**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:**నీ కూతురు సంబంధించిన న్యూడ్ వీడియోలు వేరే వాళ్ళ దగ్గర ఉన్నాయి ఆ వీడియో ఉన్నవారికి డబ్బులు ఇస్తే వాటిని డిలీట్ చేయిస్తా అంటూ స్నేహితురాలిని ఓ కిలేడి మాయ మాటలు చెప్పి లక్షల రూపాయలు వసూలు చేసింది..అందిన కాటికి డబ్బులు లాక్కోవడమే కాదు..బ్లాంక్ చెక్కులపై బెదిరించి మరీ సంతకాలు చేయించుకుంది..కుటుంబ పరువు పోతుందని వణికిపోయిన బాధితురాలు తెలిసిన వారందరి దగ్గర అప్పుచేసి లక్షలు సమర్పించుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కినా పట్టించుకునే వారు లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తోంది...!!

బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం మేరకు శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో స్టేట్ బ్యాంకు కాలనీ మేలాపురంలో నివాసముంటున్న ఓ మహిళతో కొంతం జయలక్ష్మి కుటుంబాలు ఇరుగు పొరుగు ఇల్లు..ఈ క్రమంలో వారి మధ్య ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది..ఒకరి ఇళ్లలోకి ఒకరు వెళ్లడం రావడం షరా మామూలయింది..కొంతం జయలక్ష్మి ఆ మహిళ వద్దకు వచ్చి నీ కూతురు సంబంధించిన న్యూడ్ వీడియో వేరే వాళ్ళ దగ్గర ఉంది ఆ వీడియో నేను చూశాను..కొంత డబ్బు ఇస్తే వీడియో డిలీట్ చేస్తామన్నారు అంటూ చెప్పింది..ఈ మాటలు విన్న ఆమె తన కుమార్తె వీడియోలు ఎవరి దగ్గరో ఉండమేమిటో అర్థం కాక అలాంటివి వారికి ఎలా వచ్చాయి అని ఎదురు ప్రశ్నిస్తే మీ కూతురు ఊరికి వెళ్ళింది కదా అక్కడ స్నానం చేస్తున్నప్పుడు ఎవరో వీడియో తీసినట్టున్నారు..డబ్బులు ఇస్తే సరి లేదంటే ఇంటర్నెట్లో పోస్ట్ చేస్తామని చెబుతున్నారు అని భయపెట్టింది..పాప భవిష్యత్తు ఏమైపోతుందో అని భయపడిపోయిన ఆమె ఇంట్లో భర్తకు కూడా చెప్పకుండా ఉన్న బంగారం తాకట్టు పెట్టి మరికొందరి దగ్గర అప్పులు చేసి దాదాపుగా 60 లక్షల రూపాయలు ఈ కొంతం జయలక్ష్మి కి ఇచ్చింది అయినప్పటికీ వేధింపులు ఆగలేదు..బ్లాంక్ చెక్కుల మీద సంతకాలు చేయించుకున్నా వీడియోలు డిలీట్ చేయాలంటే మరికొంత డబ్బులు కావాలని బెదిరిస్తున్నారంటూ ఈ కొంతం జయలక్ష్మి చెబుతూనే వచ్చింది. దీంతో ఆమె చెబుతున్నది నిజమో కాదో ఆలోచించే స్థితిలో కూడా లేని బాధితురాలు నా దగ్గర ఇక డబ్బులు లేవని చెప్పడంతో వీడియోలు కావాలంటే కొన్ని కోట్ల రూపాయలు ఇవ్వాలని కొంతం జయలక్ష్మితో పాటు తన భర్త కొంచెం వెంకటేష్, ప్యారడైజ్ రాఘవేంద్ర నాయుడు బెదిరింపులకు దిగారని తెలిపింది. దీంతో ఆమె చేసేది ఏమీ లేక బ్లాంక్ చెక్కులపై కొన్ని కోట్ల రూపాయలు ఇవ్వాలన్నట్టుగా రాసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే జయలక్ష్మి కొందరు రాజకీయ నాయకుల పేర్లు చెప్పి నా వెనుక పెద్ద పెద్ద వారు ఉన్నారు మీరు నన్ను ఏమి చేయలేరంటూ బాధితురాలని భయభ్రాంతులకు గురి చేశారు.

**ఆత్మహత్యకు ప్రయత్నించిన బాధితురాలు**

జయలక్ష్మి, వెంకటేష్, రాఘవేంద్ర నాయుడు బాలిక వీడియోలు ఇవ్వకపోవడమే కాకుండా, 60 లక్షల రూపాయల డబ్బులు తీసుకున్నారు అని బాధిత మహిళ మనోవేదనకు గురి అయింది. ఇదే తరుణంలో బాధితురాలు ఈ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో మార్గం లేదని భావించి రైలు కింద పడబోయింది. ఇంతలో బాధితురాలి పిల్లలు గ్రహించి తల్లిని రక్షించుకొని సమస్యను తండ్రికి తెలియజేశారు. ఆయన వారిపై 2025 మార్చి 12వ తేదీన డీజీపీకి ఆన్లైన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే కేసు నమోదు చేయాలని హిందూపురం పోలీస్ స్టేషన్ కి డిజిపి కార్యాలయం నుంచి మెయిల్ రావడంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

**-బాలిక సమస్యపై పోలీసుల చర్యలు శూన్యం**

పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారే కానీ కేసులో పురోగతి మాత్రం శూన్యం. ఈ కేసు విషయమై హిందూపురానికి వచ్చిన ఎస్పి రత్నను బాధితులు 25 రోజుల క్రితం కలిసి సమస్యను విన్నవించుకున్నారు. తమకు న్యాయం చేయమని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి ప్రతిరోజు వస్తూ వెళ్తూ ఉన్నామని తెలిపారు. కానీ పోలీసులు ఆ కేసుపై ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారి వల్ల తమ కుటుంబం ఆర్థికంగా చితికిపోయిందని కన్నీరు పెట్టుకున్నారు.

కాని ఇప్పటివరకు జయలక్ష్మి, వెంకటేష్, రాఘవేంద్ర నాయుడుపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడమే కాకుండా విచారణ కూడా చేపట్టకపోవడం బాధాకరం. వారి వల్ల తమ కుటుంబమే కాకుండా తమలాంటి ఎన్నో కుటుంబాలు బాధపడుతున్నాయని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి నిందితులను శిక్షించి, తమ డబ్బులు తిరిగి ఇచ్చేలా చూడాలని బాధిత కుటుంబీకులు వేడుకొంటున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# ముదిగుబ్బ మండల టాపర్లు మెగావత్ ఇందు, సాయి కీర్తి






**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :**రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వెలువడిన పదో తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మండల వ్యాప్తంగా గల 15 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల తరఫున 510 మంది పరీక్షలకు హాజరుకాగా 429 మంది ఉత్తీర్ణత సాధించి, మండలం 84.12 శాతం ఉత్తీర్ణత సాధించింది. స్థానిక శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన మెగావతి ఇందు 592 మార్కులు, రామకృష్ణ విద్యాలయం కు చెందిన సాయి కీర్తి 592 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు, టీవీఎస్ పాఠశాలలకు చెందిన రమ్యశ్రీ 589 మార్కులు సాధించింది, స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన హర్షవర్ధన్ 589 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల తరఫున టాపర్గా నిలిచారు, అదే పాఠశాలకు చెందిన నరసింహా దేవా 584 మార్కులు సాధిం చారు. స్థానిక బాలికోన్నత పాఠశాలకు చెందిన శివాని 574 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల తరఫున బాలికలలో టాపర్గా నిలిచారు, అదే పాఠశాలకు చెందిన సవిత 564 మార్కులు సాధించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల తరఫున 86 మంది పరీక్షలకు హాజరుకాగా 67 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో హర్షవర్ధన్ 589, నరసింహా దేవా 584 మార్కులు, మోక్ష వర్ధన్ 561 మార్కులు సాధించారు. స్థానిక బాలిక ఉన్నత పాఠశాల తరఫున 74 74 మంది పరీక్షలు హాజరు కాగా 62 మంది ఉత్తీర్ణుల య్యారు. వీరిలో శివాని 574, సవిత 564, మమత 556 మార్కులు సాధిం చారు. కొడవండ్లపల్లి పాఠశాల తరఫున 33 మందికి 20 మంది ఉత్తీర్ణులయ్యారు వీరిలో సాయి సృజని 53 3, హరిత 508. పూజిత 480 మార్కులు సాధించారు. ఎను ములవారిపల్లి ప్రభుత్వ పాఠశాల తరఫున 56 మంది హాజరుకాగా 40 మంది ఉత్తీర్ణుల య్యారు. ఉప్పల పాడు పాఠశాల తరఫున 24 మంది హాజరుకాగా 18 మంది ఉత్తీర్ణుల య్యారు. మల్లేపల్లి పాఠశాల తరఫున 17 మంది హాజరు కాగా పదిమంది ఉత్తీర్ణుల య్యారు. స్థానిక కేజీబీవీ పాఠశాల తరఫున 39 మందికి 34 మంది ఉత్తీర్ణుల య్యారు. వీరిలో జ్యోతి ప్రియ 545, చంద్రకళ 539, అలేఖ్య 521 మార్కు సాధించారు, దొరికిల్లు పాఠశాల నుండి ఏడు మంది హాజరు కాగా 7 మంది ఉత్తీర్ణతతో 100 శాతం ఉత్తీర్ణత సాధించింది. మద్దన్నగారిపల్లి పల్లి తరఫున ఒకరు హాజరు కాగా ఒకరు ఉత్తీర్ణత సాధించి వంద శాతం సాధిం చింది. ప్రైవేట్ పాఠశాలల తరఫున స్థానిక శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాల తరఫున 35 మంది పరీక్షలు హాజరుకాగా 35 మంది ఉత్తీర్ణత సాధించి 100% ఉత్తీర్ణత సాధించారు. వీరిలో మెగా వత్తు ఇందు 592 మార్కులతో మండల టాపర్గా నిలవగా పూజిత 576 మార్కులు గీతిక 574 మార్కులు సాధిం చారు. రామకృష్ణ విద్యాలయం తరఫున 24 మంది పరీక్షలు హాజరుకాగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు వీరిలో సాయి కీర్తి 592 మార్పులు సాధించి మండల టాపరుగా నిల్వగా నవ్య శ్రీ 563 మార్కులు, వినయ్ కుమార్ 558 మార్కులు సాధించారు. టీవీఎస్ పాఠశాల తరఫున 57 మంది పరీక్షలు హాజరు కాగా 56 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో రమ్యశ్రీ 589, రిషిత 588, వర్షిని 586 మార్కులు సాధించారు. విశ్వ భారతి పాఠశాల తరఫున 42 మంది హాజరు కాగా 41 మంది ఉత్తీర్ణుల య్యారు. వీరిలో రాహుల్ 582, వెంగముని 580, సింధు 524 మార్కులు సాధించారు, ఇమామ్ షరీఫ్ పాఠశాల తరఫున 14 మంది హాజరుకాగా 13 మంది ఉత్తీర్ అయ్యారు, రమణ పబ్లిక్ పాఠశాల తరఫున ఒకరు హాజరు కాగా ఒకరు ఉత్తీర్ణులయ్యారు. ప్రస్తుత విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలను చెందిన హర్షవర్ధన్, నరసింహా దేవా, శివాని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు సాధించడం ప్రభుత్వ పాఠశాలలు సాధించిన విజయమని ఎంఈఓ రమణప్ప పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పదిలో మెరిసిన పేదింటి బిడ్డలు

**నల్లమాడ, మేజర్ న్యూస్** :పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నల్లమాడ మండలంలో ప్రభుత్వ. ప్రైవేట్ పాఠశాలల హవా కొనసాగింది. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది. మండల టాపరుగా రామా పురం అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని మధులత 580 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. రెండవ స్థానంలో దొన్నికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మహిత శ్రీ మూడో స్థానంలో ఆశ్రమ ఎస్టి గురుకుల పాఠశాల విద్యార్థి వెంకటేష్ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లమాడలో 549 మోక్షిత్, స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యంలో సి.కావ్య శ్రీ 552 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల చదివి అత్యధిక మార్కులు సాధించడం జరిగింది. అదేవిధంగా పాత బాలాజీ పాఠశాల లో 19 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయిగా 19 మంది ఉత్తీర్ణత సాధించి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా ఉంది. మండల వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గా ఉంది. నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 88 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందులో 64 మంది ఉత్తీర్ణతసా ధించారు 73% శాతంసాధించే సాధించడం జరిగింది. కస్తూరిబా పాఠశాలలో 30 మంది హాజరు కాగా 22 మంది ఉత్తేందుకు సాధించారు 77% సాధించడం జరిగింది. అదే పాఠశాలలో ఐదు నూట తొమ్మిది మార్కులు సాధించి హర్షిత పేదింటి బిడ్డలే కావడం గమనార్హం. దీంతో అత్యధిక మార్పు సాధించిన విద్యార్థిని విద్యార్థు లకు పాఠశాల పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు మండల విద్యాశాఖ అధికారులు వేమ నారాయణ అభి నందనలు తెలియజేశారు. భవిష్యత్తులో బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకో వాలని ఆకాంక్షించారు.





## ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ




**ధర్మవరం మేజర్ న్యూస్:** జమ్మూకశ్మీర్లో సోమవారం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కొవ్వొత్తులతో నిరసన చేశారు. బుధవారం రాత్రి స్థానిక కళాజ్యోతిసర్కిల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద వారు కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. జమ్మూకశ్మీర్ పర్యాటకులపై దాడిచేయడం బాధాకరమన్నారు. ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బెస్త్రశ్రీనివాసులు, అడ్డగిరిశ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో అద్భుత ప్రదర్శన చాటిన ఆదిత్య స్కూల్

- కరెస్పాండెంట్ పి జనార్ధన్




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పార్థసారధి నగర్, సాయిబాబా గుడి దగ్గర గల ఆదిత్య స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులతో పదవ తరగతిలో తమ ప్రదర్శనతో కూడిన సత్తాను చాటడం జరిగిందని కరెస్పాండెంట్ పి. జనార్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాల ద్వారా 30 మంది పరీక్షలు రాయగా 30 మంది ఉత్తీర్ణులై నూరుశాతం నమోదు చేయడం జరిగిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. 500 కు పైగా మార్కులు పొందిన విద్యార్థులు 13 మంది, 550 కి పైగా మార్కులు సాధించిన వారు ఐదు మంది కలరని తెలిపారు. నూటికి నూరు మార్కులు సాధించిన విద్యార్థులలో గణితములో ఇద్దరు, సైన్సులో ఇద్దరు, సాంఘిక శాస్త్రంలో ముగ్గురు కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మా పాఠశాలలో కాపర్సుగా ఎస్. శ్రీనివాస్ 585 మార్కులు, బి. సంతోష్ రెడ్డి 567 మార్కులు, జి యతీష్ 562 మార్కులు, నవ్య శ్రీ 553 మార్కులు, చరణ్ తేజ్ 553 మార్కులు, ధీరజ్ 549 మార్కులు సంపాదించడం జరిగిందన్నారు. ఈ విజయానికి తోడ్పడిన మా ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు విద్యార్థులందరికీ వారు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాల ప్రభంజనం

- హెడ్మాస్టర్ రాంప్రసాద్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించడం జరిగిందని హెడ్మాస్టర్ రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో 173 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 132 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. మా పాఠశాలలో 594 మార్కులతో గుర్రం మనోజ్ కుమార్ మొదటి స్థానంలోనూ, 590 మార్కులతో ఉక్కిసల ఓబులేసు ద్వితీయ స్థానంలో నిలవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు పాఠశాల కమిటీ చైర్మన్ జీవరత్నం, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు కలిసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈ ఓ ఆర్ డి పేరును డిప్యూటీ ఎంపీడీవో గా మార్పు చేయడంపై హర్షం

మండల పరిషత్ అధికారి వెంకట్ రంగారావు వెల్లడి



**తాడిమర్రి, మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాల యం నందు బుధవారం నాడు ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావే శానికి ముఖ్య అధ్యక్షులుగా ఎంపీడీవో వెంకట రంగా రావు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఎందుకంటే ఈ ఓ ఆర్ డి పేరును గౌరవంగా డిప్యూటీ ఎంపీడీవో గా మార్చడం పై హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారికి గౌరవంతో పాటు బాధ్యత పెరిగి పలు కార్యక్రమాలను విస్తృతంగా చేసే అవకాశం కల్పించినట్టు ఆయన భావించారు ఈ సందర్భంగా ఇలాంటి ఉత్తమ ఆలోచనలను మరిన్ని భవిష్యత్తులో ప్రభుత్వం అమలు చేయాలని ఆయన ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఈవోఆర్డి డిప్యూటీ ఎంపీడీవో గా విజయ శేఖర్ నాయుడు శాలువా ప్రత్యేకంగా కప్పి పూలహారం వేసి సన్మానించి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మరియు ఎన్ఆర్జీఎస్ కార్యాలయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు

## ప్రతిభ చాటిన బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు

- హెడ్మాస్టర్ ఉమాపతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు ప్రతిభను చాటడం జరిగిందని హెడ్మాస్టర్ ఉమాపతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో టాప్ రిజల్ట మా పాఠశాల నిలవడం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు ఏ పాఠశాలలో కూడా ఇంతటి ఫలితాలు రాలేదని వారు స్పష్టం చేశారు. మొత్తం మా పాఠశాల నుండి 189మంది విద్యార్థులు పరీక్ష రాయగా 150 యొక్క మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందని, తద్వారా 80 శాతము నమోదు కావడం జరిగిందన్నారు. 500 మార్కులు పైగా 55 మంది విద్యార్థులు సంపాదించడం జరిగిందని తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులలో పి. జ్ఞాపిక 586 మార్కులు, డి. అక్షయ 585 మార్కులు, పి. లక్ష్మి 582 మార్కులు, డి. కీర్తన 582 మార్కులు, కె. వైష్ణ సహస్ర 575 మార్కులు, పి. మధుమిత్రా 575 మార్కులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 95% ఉత్తీర్ణత సాధించిన ధర్మవరం కేశవనగర్ చేనేత బిడ్డ వనం ప్రణవి

కే.జీ.బీ.వీ ప్రిన్సిపాల్ జె నాగ సుప్రజ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణం కేశవనగర్ లోని వనం ప్రణవి తండ్రి వనం రమేష్, తల్లి వనంలక్ష్మి చేనేత కుమార్తె వనం ప్రణవి శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తి మండలం, జగరాజు పల్లి గ్రామం లోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్నది అని 2025 వ సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో 600 గాను 526 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచింది అని తల్లి వనం. లక్ష్మి, భర్త వనం. రమేష్ (లేట్) సోదరుడు వనం. గణేష్ మరియు బంధు మిత్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వనం. ప్రణవి కు అభినందనలు తెలిపారు. అంతే కాకుండా 95% ఫలితాలతో కే.జీ.బీ.వీ బాలికల స్కూల్ టాపర్ గా వనం ప్రణవి నిలిచినందుకు కే.జీ.బీ.వీ ప్రిన్సిపాల్ జె నాగ సుప్రజ మరియు స్కూల్ టీచర్స్ అందరు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు సన్మానం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ ఫలితాల్లో అధికమార్కులు సాధించిన విద్యార్థినిలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఘనంగా సన్మానించారు. మొత్తం 64 మంది విద్యార్థినిలను సన్మానించగా ఇందులో 14 మందికి ఒక్కొక్కరికి రూ.750 చొప్పున రూ.10,500 నగదును అందజేయగా మిగిలిన విద్యార్థినిలకు బహుమతు లను కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బండివేణుగోపాల్, పల్లెవేణుగోపాల్, రిటైర్డ్ ప్రిన్సిపల్ లక్ష్మీకాంతరెడ్డి,ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి చేతులమీదుగా అందజేశారు. ఈబహుమతులను ధర్మవరంకు చెందిన చేనేత ప్రముఖులు, దాత బీవీఆర్ శ్రీనివాసులు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో పర్యాటకులు చనిపోవడం బాధాకరం

-చిలకం మధు



**ధర్మవరం మేజర్ న్యూస్:** జమ్మూకశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిలో 28 మంది చనిపోవడం బాధాకరమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..... ఉగ్రవాదుల దాడిలో 28మం దిచనిపోవడం దారుణమని, అమాయకులపై దాడులు ఆగమనీయమని ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## సత్తా చాటిన గోరంట్ల బాయ్స్ హై స్కూల్ విద్యార్థులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలు గోరంట్ల బాలురజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతు పదవ తరగతి పరీక్ష లో 116మంది విద్యార్థులు గాను 105 పరీక్ష హాజరు కాగా అందులో 62 మంది విద్యార్థుల పాస్ కాగా 13 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించిన ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాల కూ చెందిన కర్ణ హేమంత్ కుమార్ 600 మార్కులకు గాను 589, విష్ణువర్ధన్ 589, తేజేంద్ర 580, మునీంద్ర 562 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఎస్.గోపాల్ అధ్యాపక బృందం కుటుంబ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## విద్యార్థిని మృతికి నివాళులు అర్పించిన మాజీ ఎంపీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని గంగంపల్లి పంచాయితీకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పూల రుద్రయ్య కుమార్తె భార్గవి మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మాజీ ఎంపీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిమ్మల కిష్టప్ప గంగంపల్లి కి చేరుకొని నివాళులు అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఎంపీ నిమ్మల క్రిష్టప్ప వెంట మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం, గోరంట్ల టీడీపీ పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, గోరంట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడి అదృశ్యం..



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని శాంతినగర్కుచెందిన షేక్ షేక్ వలి(40) అదృశ్యమైనట్టు కేసు నమోదు చేసినట్టుటూటౌన్ సీఐ రెడ్డప్ప తెలి పారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... షెక్షావలి మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషిం చుకునేవాడు. అయితే నేసిన చీరలకు గిట్టుబాటు రాక తెలిసిన వాళ్ల వద్దనుంచి అప్పులు చేశాడు. ఆ అప్పులు తీర్చలేక 16వతేదీ నుంచి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో బంధువులు, తెలిసిన వాళ్ల వద్ద నుంచి గాలించినా ప్రయోజనం లేదు. దీంతో బుధవారం షెక్షావలి భార్య షేక్ షాంషాద్ పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశామని సీఐతెలిపారు.



## మడకశిర మునిసిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మీద అవిశ్వాస తీర్మానం..

మడకశిర మేజర్ న్యూస్: శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల స్వామి ఆదేశాల మేరకు మడకశిర మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ల పై బుధవారం పుట్టపర్తి లోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చేతన్ కు పట్టణ మెజార్టీ కౌన్సిలర్ సభ్యులు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని కలెక్టర్ చేతన్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతన్ స్పందించి త్వరలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడతామని ఆమోదించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కౌన్సిలర్లు, సాముకోటి ఆదినారాయణ, తెలుగు యువత అధ్యక్షులు తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జ్ నాగ రాజు, కాంట్రాక్టర్ బాబు, రియల్ ఎస్టేట్ అశ్వత్ నారాయణ, హై స్కూల్ కమిటీ చైర్మన్ లతీఫ్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు తల సేమియా వ్యాధిగ్రస్తులకు సెమినార్ కార్యక్రమం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, బెంగళూరుకు చెందిన సంకల్ప ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక సెమినార్ కార్యక్రమాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పీడియాట్రిక్ వార్డు సెమినార్ హాల్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉదయం 10:30కు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ పై కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

లేపాక్షి, మేజర్ న్యూస్: స్థానిక కేంద్రంలో వెలుగు కార్యాలయం నందు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంను పురస్కరించుకుని నేడు ఉదయం 11 గంటలకు సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ నరసింహామూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం కు మండల అధ్యక్షులు, జెడ్పిటీసీ సభ్యులు, వైస్ ఎంపిపిలతో పాటు ఎంపిటిసి సభ్యులు, పంచాయితీ సర్పంచ్లు, హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది, మండల ఇంజనీర్లు, సచివా లయ సిబ్బంది హాజరు కావాలని తెలిపారు.

## పదోన్నతి పొందిన హెడ్ నర్స్‌కు క్యాపింగ్ వేడుక



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : హెడ్ నర్స్ గా పదోన్నతి పొందిన కే పద్మావతి కి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ నాగమణి ఆమెకు క్యాపింగ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. నర్సింగ్ విభాగం లో పదోన్నతులు పొందడం ఒక స్థాయిని పెంచుతుందని ఆమె కొనియాడారు. పదోన్నతి తో బాధ్యతలు మరింతగా పెరుగుతాయని గుర్తు చేశారు. హాస్పిటల్ విషయాలు తెలుపుతూ మీరు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎలాంటి అవసరం ఏర్పడిన నేరుగా మాకు తెలపండి వివరించారు పద్మావతి మాట్లాడుతూ స్టాఫ్ నర్స్ గా తనకల్లు పిహెచ్సి నందు పనిచేశాను. ఇక్కడ బాగా పనిచేసి హాస్పిటల్ కి మంచి పేరు తీసుకుని వస్తానని గ్రేడ్ వన్ నాగమణి మేడం కి కృతజ్ఞతలు తెలిపారు తనని ఇంత బాగా రిసీవ్ చేసుకున్న సిస్టర్స్ అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం నందు హెడ్ నర్సులు ఆశాలత, పద్మజ, జరీనాపర్వీన్, మరియమ్మ, స్టాఫ్ నర్సెస్ కోకిల చాముండేశ్వరి ,ప్రసన్న పాల్గొన్నారు.

## పహల్గామ్ యాత్రికులపైన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పహల్గామ్‌లో హిందువుల పైన కాల్పులు జరిపిన ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని , భారతదేశంలో ఉన్న మతసామరస్యాన్ని చూసి ఓర్వలేకనే ఉగ్రవాదులు దాడికి పాల్పడినారని, భారతదేశ సమైక్యతను దెబ్బతీయడానికి ఉగ్రవాదులు ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ ఆరోపించారు. బుధవారం గుంతకల్లు పట్టణ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మలు తగలబెట్టే కార్యక్రమానికి పట్టణ సిపిఐ పార్టీ శ్రీకారం చుట్టినది. పట్టణంలోని సిపిఐ పార్టీ ప్రజాసంఘాల నాయకులంతా కలిసి పట్టణ నడి బొడ్డులో ఉన్న పొట్టి శ్రీరాముల విగ్రహం వద్దకు చేరుకొని, అక్కడ ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ, ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ, నినాదాలు చేసి దిష్టిబొమ్మలను తగలబెట్టడం జరిగింది. ఇందులో సిపిఐ ఏఐటీయుసి ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ తదితర ప్రజా సంఘాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, నియోజకవర్గం సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి గోపి, పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ గౌస్, రూరల్ మండల కార్యదర్శి రాము రాయల్, రూరల్ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్యదర్శి జిల్లా నాయకుడు దేవేంద్ర, రైతు సంఘం మండల నాయకుడు ఉమర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు వెంకటే నాయక్, ఏ ఐ వై ఎఫ్ పట్టణ నాయకుడు నందు ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్, సిపిఐ నాయకులు గద్దం భాష, ఏఐటీయుసి హమాలి నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గామ్ యాత్రికుల పైన విచక్షణారహితంగా కాల్పులు జరిపి హతమార్చిన ఉగ్రవాదుల చర్య పిరికిపంద చర్యగా అభివర్ణించారు. కేవలం హిందువులను టార్గెట్ చేసి కాల్చిన ఉగ్రవాదుల చర్యను బట్టి చూస్తే ఇది భారతదేశంలో ఉన్న మత సమరస్యాన్ని దెబ్బ కొట్టాలని హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రేపే దానికి ఇలాంటి దుశ్చర్యలకు ఉగ్రవాదులు పాల్పడటం సహించరానిదని, అందువలన ఇలాంటి సంఘటనలు యావత్ ప్రపంచము ముక్తకంఠంతో ఖండించాలని కోరుచున్నామన్నారు. సుమారు 30 మందిని బలిగొన్న ఉగ్రవాదుల దాడిని భారతదేశంలోని అన్ని మతాల వారు ఖండించి, సమయనం పాటించి ఐక్యతగా మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పుల్వామా ఘటనలో మన భారత దేశ సైనికులు ఉగ్రవాదులు బలి కొన్నారు మరి ఇప్పుడేమో అమాయకులను యాత్రికులను భారతదేశ మిలిటరీ డ్రెస్ లో వచ్చి మోసపూరితంగా భారతదేశ పౌరులను కాల్చి చంపడం దుర్మార్గమైన పిరికిపంద చర్య

## పదో తరగతి ఫలితాల్లో
# బాలికలదే హవా

### అన్ని ప్రభుత్వ బడుల్లో బాలికలదే పై చేయి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పదో తరగతి పరీక్షల్లో బాలికలదే హవా కొనసాగింది. మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన బాలికలే మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్షలను పరిశీలించగా పట్టణంలోని జిల్లా పరిషత్ ( సెంట్రల్ ) ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు 138 మంది హాజరు కాగా 56 మంది ఉత్తీర్ణత సాధించారు. జి. పూజిత 573 మార్కులు సాధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( సెంట్రల్ ) టాపర్ గా నిలిచింది. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 48 మంది విద్యార్థులకు గాను 29 మంది ఉత్తీర్ణత సాధించగా వై. సుమేర 535 మార్కులు సాధించి పాఠశాల మొదటి స్థానంలో నిలిచింది. ఎస్కే గవర్నమెంట్ ఉన్నత పాఠశాలలో 144 మంది విద్యార్థులకు గాను 61 మంది ఉత్తీర్ణత సాధించగా అందులోనూ కె. రిజ్వాన 584 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచింది. నేరమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పది పరీక్షలకు 28 మంది హాజరుకాగా 16 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇక్కడ బి. అంజలి ఉన్నత పాఠశాలలో 503 అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానం దక్కించుకుంది. నింబగల్లు ఉన్నత పాఠశాలలో 27 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 10 మంది ఉత్తీర్ణత సాధించారు.టి. కీర్తి 395 అత్యధిక మార్కులు సాధించి పాఠశాలలో పై చేయి సాధించింది. మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 29 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 16 మంది ఉత్తీర్ణులయ్యారు ఇక్కడ గణేష్ అనే విద్యార్థి 398 మార్కులు సాధించి పాఠశాలలో టాపర్ గా నిలిచారు. ఆమిద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 82 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు వ్రాయగా ఇక్కడ కేవలం 19 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. జ్యోతిర్మల అనే విద్యార్థిని 547 అత్యధిక మార్కులు సాధించి పాఠశాలలో పై చేయి సాధించింది. రాకెట్ల ఉన్నత పాఠశాల నుంచి 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13 మంది తీర్ణత సాధించారు. డి. పావని 426 అత్యధిక మార్కులు సాధించి పాఠశాల టాపర్గా స్థానం దక్కించుకుంది. పెద్ద కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 35 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 18 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్. చిట్టమ్మ అనే విద్యార్థిని 445 మార్కులు సాధించి పాఠశాలలో పై చేయి దక్కించుకుంది. వై రాంపురం ఉన్నత పాఠశాల నుంచి 32 మంది విద్యార్థులకు గాను 6 మంది పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఎస్. అశ్విని 444 మార్కులు సాధించి పాఠశాలలో టాపర్ గా నిలిచింది. బూదగవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 17 మంది విద్యార్థులకు గాను 8 మంది విద్యార్థులు పాసయ్యారు. డి. భవాని 509 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. వెలిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 22 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా 13 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇక్కడ పి. ఎర్రి స్వామి 432 మార్కులు సాధించి ఉన్నత పాఠశాల టాపర్ గా నిలిచారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ



నార్పల, మేజర్ న్యూస్ : నార్పల మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నైపుణ్య కేంద్రం ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. డేవిడ్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్య కేంద్రంలో చదువు పూర్తి చేసిన, మధ్యలో చదువు ఆపివేసిన నిరుద్యోగ యువతీ, యువకులకు వారి నైపుణ్యాలకు తగిన విధంగా కావలసిన అంశాల యందు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.శిక్షణ కేంద్రంలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, ఫిట్టర్ ఫ్యాబ్రికేషన్ కోర్స్ లలో 3 నెలలు పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ తో పాటు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని తెలిపారు.ఈ ఉద్యోగాలకు పదవ తరగతి ఆ పైన చదివిన వారు అర్హులని తెలియజేశారు. ఆసక్తి గల వారు మే 5వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9010039901 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బి.శివకుమార్

గుడిబండ మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా గుడిబండ మండలంలోని ముత్తుకూరు దాసన్న కుమారుడు ప్రదీప్ వివాహ వేడుకలు తుమకూరు జిల్లా మిడిగేసి లోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో నిర్వహించారు ఈ వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి,శివకుమార్, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అనంతరం జిబి,శివకుమార్.వివాహ వేడుకల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి,శివకుమార్ తో పాటు వివాహ వేడుకలకు విచ్చేసిన మందలపల్లి, సర్పంచ్ అశ్వత్, గుద్దదహల్లి నాగరాజ్,శ్రీధర్ మూర్తి భీమరాజు మరియు ఇతర వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలకు శాలువా కప్పి సన్మానించారు.

## అవినీతికి పాల్పడుతున్న సిబ్బంది పై

# చర్యలు తీసుకోండి

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** చెన్నెకొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలలో వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది తీవ్ర అవినీతికి పాల్పడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని ఎరుకల ప్రజా పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా డిఆర్డిఏ అధికారి నరసయ్యను కలిసి అవినీతికి పాల్పడుతున్న సిబ్బంది పై చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. మండల వ్యాప్తంగా అవినీతికి పాల్పడుతున్న సిబ్బంది యొక్క వివరాలను వెల్లడించారు. మండలంలోని మేడాపురం గ్రామంలో తీసుకున్న రుణాలను చెల్లించని వారికి సైతం తిరిగి రుణాలు మంజూరు చేస్తున్నారని, ఉన్నతి రుణాల పేరుతో మంజూరు చేసి వాటికి వడ్డీ వసూలు చేస్తున్నారన్నారు. నాగసముద్రం గ్రామంలో యానిమేటర్ పేరుతో నిధులు పక్కదారి పట్టాయని వెల్లడించారు. మహిళా సంఘాల నుంచి ముడుపులు తీసుకొని అవసరమైన వారికి మాత్రమే రుణాలు మంజూరు



చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా నల్లమాడ మండలంలోని ఎర్రవంకపల్లి గ్రామంలో సిసి ఈశ్వరయ్య సభ్యుల యొక్క రుణాలను మళ్లించాడని తెలిపారు. వీటిపై స్పందించిన డిఆర్డిఏ పిడి నరసయ్య అవినీతికి పాల్పడిన సిబ్బందిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంగుల పాల్గొన్నారు.

## ఫిజియోథెరపిస్ట్ సమస్యల పరిష్కారంపై హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ లక్ష్మీనారాయణ



**శింగనమల,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ నిర్వహించిన సమావేశంలో ఫిజియోథెరపిస్టుల సమస్యల పట్ల పరిష్కారం చూపినందుకు ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఆశావాది లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సమావేశంలో కేంద్ర వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆవిష్కరించిన జాతీయ వైద్య మరియు వృత్తి నిపుణుల కమిషన్ ప్రకారం ఫిజియోథెరపిస్టులను 2021 చట్టం ప్రకారం వారిని వారి పేరు ముందు డాక్టర్ చేర్చుకోవచ్చని కమిషన్ వారికి తెలియజేసిందని తెలిపారు. అదేవిధంగా వారి పేరు తర్వాత ఫిజియోథెరపిస్ట్ అని గుర్తింపు ఉంచుకోవచ్చని కమిషన్ తెలియజేసింది. అదేవిధంగా బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ కోర్సును ఆవిష్కరించిందన్నారు. విద్యార్థులు కోర్సులు అభ్యసించడానికి పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ పాస్ అయి అందులో ప్రథమ సబ్జెక్టులు గా భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం ,జీవశాస్త్రం తో పాటు 50 శాతం మార్కులు సాధించిన వారు కూడా నీటి ఎగ్జామ్ కు అర్హులవుతారని తెలిపారు. బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ కోర్సును ఐదు సంవత్సరాల కాలవ్యవధిలో కోర్సులు నేర్చుకోవచ్చని తెలిపారు. ఒక సంవత్సరం ఇంటర్ షిప్ కూడా ఉంటుందని కమిషన్ తెలియజేసిందని ఆయన తెలిపారు. ఇటువంటి ప్రకటన చేసినందుకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీ నిర్వహించిన సమావేశానికి హాజరైన టాస్క్ ఫోర్స్ మరియు ఎక్స్పర్ట్ కమిటీ మెంబర్ డాక్టర్ కే. మాధవి,ప్రిన్సిపల్ స్విమ్స్ ఫిజియోథెరపిస్ట్ కాలేజీ తిరుపతి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన తెలియజేశారు.

## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఫణీంద్ర కుమార్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనంతపురం జిల్లాకు చెందిన జవ్వాజి ఫణీంద్ర కుమార్ నియమితులయ్యారు. కేంద్ర మంత్రి రాందాస్ ఆత్వాలే, పార్టీ నేషనల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా. వెంకటస్వామి ఆదేశాల మేరకు బుధవారం విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మా రెడ్డి బ్రహ్మానంద రెడ్డి ఫణీంద్ర కుమార్ కు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి అత్వాలే, నేషనల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా ఎం వెంకట స్వామి, దక్షిణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి ఎన్ డి అజయ్ ప్రసన్న కు కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చిత్త శుద్ధి తో పాటు పెడతానని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జవ్వాజి ఫణీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్పిఐ ఏపి రాష్ట్ర నాయకులు పత్తిపాటి రవిశంకర్, రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ వై రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతపురము జిల్లా నివాసి విద్యావంతుడైన ఫణింద్ర కుమార్ కు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా కమిటీ అనంతపురం జిల్లా నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

### పది ఫలితాలలో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో

# 89.91 శాతం ఉత్తీర్ణత

### 587 మార్కులతో టాపర్లుగా నిలిచిన జి పూజ శ్రీ, ఏ. వరుణ్ ఆదిత్య

### విద్యార్థులను అభినందించిన ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి పరీక్షల ఫలితాలలో ఉమ్మడి అనంతపురం జిల్లా 15 అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 89.91శాతం ఉత్తీర్ణత నమోదు అయిందని ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కే జయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024బి 25 విద్యా సంవత్సరానికి గాను 15 పాఠశాల నుంచి 1269 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 81. 91 శాతం సాధించారని తెలిపారు. హిందూపురం బాలికల పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారని, మిగిలిన 5 పాఠశాలలో 96% వచ్చాయని, నాలుగు పాఠశాలలో 91% ఉత్తీర్ణత సాధించారని కోఆర్డినేటర్ తెలిపారు. అయితే హిందూపురం బాలికల పాఠశాల విద్యార్థిని జి పూజ శ్రీ 587 మార్కులతో, కాలసముద్రం పాఠశాలలో చదివిన ఏ వరుణ్ ఆదిత్య 587 మార్కులతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో అంబేద్కర్ గురుకుల పాఠశాల టాపర్ గా నిలిచారని, రాజాపురం గురుకుల పాఠశాలలో చదువుతున్న కే కావ్య శ్రీ 586 మార్కులతో మూడవ స్థానంలోనూ, హిందూపురం బాలుర పాఠశాలలో ఎస్ తరుణ్ నాయక్ 582 మార్కులతో నాలుగో స్థానంలోనూ, రొల్ల పాఠశాల చెందిన వి భాను ప్రసాద్ 582 మార్కులతో ఐదో ప్లేసులోనూ, నల్లమడ పాఠశాల చెందిన బి. మధులత 580 మార్కులతో ఆరవ స్థానం నిలిచారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, ఆయా పాఠశాలలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కోఆర్డినేటర్ కే జయలక్ష్మి అభినందనలు తెలిపారు.



## ఎక్సైజ్ స్టేషన్, చెక్ పోస్టులు తనిఖీ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శ్రీ నాగమద్దయ్య బుధవారం ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటు సారాను పూర్తిగా అరికట్టాలని, సరిహద్దు ప్రాంతంలో పటిష్ట నిఘా ఉంచి కర్ణాటక నుంచి వచ్చే అక్రమ మద్యం అమ్మకాలను ను నిరోధించాలని ఉరవకొండ ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. తదుపరి విడపనకల్ మండలం నందు సరిహద్దు ప్రాంతంలో ఉన్న విడపనకల్ డొనేకల్ ఎక్సైజ్ చెక్ పోస్టులను తనకి చేసి కర్ణాటక నుండి వచ్చే వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయాలని అక్రమ మద్యం రవాణా ను నిరోధించాలని చెక్ పోస్ట్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో డిప్యూటీ కమిషనర్ తో పాటు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ శ్రీరామ్, ఉరవకొండ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వీరాస్వామి పాల్గొన్నారు.

## వడ్డీ మాత్రమే కట్టించుకుని పంట, బంగారు రుణాలు రెన్యువల్ చేయాలి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లాలో రైతుల పంట, బంగారు రుణాలను వడ్డీ మాత్రమే కట్టించుకొని రెన్యువల్ చేయాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగారావుకు జిల్లా రైతు సంఘం నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు తరిమెల నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాంకుల అధికారులు బంగారు రుణాలపై అసలు, వడ్డీ కట్టాలని అప్పుడే రెన్యువల్ చేస్తామని చెబుతున్నారని, దీంతో రైతుల దిక్కుతో పరిస్థితుల్లో ఉన్నారని, వడ్డీ వ్యాపారాలు ఆశ్రయించి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, ఈ విషయంపై ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి వడ్డీ మాత్రమే కట్టించుకొని రెన్యువల్ చేసేలా బ్యాంకుల అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పంట రుణాల రెండవది దృష్ట్యా బ్యాంకుల వద్ద రైతులకు తాగునీరు నీడ సౌకర్యం కల్పించాలని, బ్యాంకులు వద్ద సర్కులర్లు తెలుగులో నోటీసు బోర్డులో పెట్టాలని, ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని, మార్టేజ్ లేకుండా రూ. 5 లక్షల వరకు రుణాలు ఇవ్వాలని కోరారు.

## జిల్లాలోని నిరుద్యోగ యువతకు కంప్యూటర్ శిక్షణ ఉద్యోగ అవకాశాలు

**అనంతపురం క్రైం మేజర్ న్యూస్ :** ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవి మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారికి 45 రోజులపాటు శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. మే ఒకటవ తేదీన నూతన బ్యాచ్ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. వారికి కంప్యూటర్ శిక్షణతో పాటుగా అదనపు శిక్షణను కూడా అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 73969 50345 నంబర్కు సంప్రదించాలని తెలిపారు.

## చర్చలు సానుకూలంగా లేవు... సమ్మె కొనసాగుతుంది

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** శ్రీరామి రెడ్డి తాగునీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం, రావలసిన వేతనాలు, పీఎఫ్ బకాయిల సమస్యలపై బుధవారం ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో అధికారులు, కాంట్రాక్టర్లు, కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన చర్చలు సానుకూలంగా జరగలేదని... సమ్మె యధావిధిగా కొనసాగుతుందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ. ఓబులు తెలిపారు. బుధవారం జరిగిన చర్చల్లో కార్మికుల ఐదు నెలల నుంచి పది నెలల బకాయి వేతనాలు చెల్లింపు, 30 నెలల నుంచి 40 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లింపు పై చర్చలు జరగగా కాంట్రాక్టర్లు, అధికారులు బకాయిలు చెల్లింపుకు మే 15 వరకు సమయం కోరారని, దీనికి కార్మికులు, యూనియన్ ఒప్పుకోలేదని, గతంలో కూడా ఇలాగే హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. దీనిపై దీని వల్ల అధికారులు చెప్పే మాటలు పై విశ్వాసం లేదని, సమ్మె కొనసాగించాల్సి ఉంటుంది అన్నారు. సమ్మె సమస్య పరిష్కారం కావాలంటే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని లేబర్ , పీఎఫ్ , ఈఎస్ఐ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు , యూనియన్ నాయకులు మధ్య చర్చలు జరిపి, కలెక్టర్ నుంచి స్పష్టత వచ్చిన తర్వాతనే సమ్మె విరమించడంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

## పిన్నదరి లో వనభోజనాలు



**తాడిమర్రి,మేజర్ న్యూస్ :** పిన్నదరి గ్రామములో వనభోజనం మహోత్సవ కార్యక్రమము బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. పిన్నదరి గ్రామ కట్టుబాటు ప్రకారం ఉదయం 7 గంటలకు గ్రామంలో ఉన్న రామస్వామి, అతకల్లప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలకరించి ఊరేగింపు గా , స్వాముల వారి వెంట గ్రామస్తులు తమ కుటుంబాలుతో కలసి వెదురు గంపలతో భక్తి శ్రద్ధలతో నడుస్తూ గ్రామ బయటకు తీసుకెళ్లారు. అన%శీ%తరం ఊరు వెలుపల చెట్ల నీడన పలు రకాల వంటలు చేసుకొని ఆరగించి వచ్చారు. తిరిగి సాయంకాలం ఆరు గంటలకు ఉత్సవ విగ్రహాలను గ్రామంలోకి తీసుకొచ్చేంత వరకు ఎవరు గ్రామం లోకి రాకూడదని ఆచారం వుంది. ఆయాచార ప్రకారమే ఈరోజు ఎటువంటి ఇబ్బంది కాకుండా సంతోషంగా వనభోజనమహోత్సవాన్ని కార్యక్రమాన్ని జరుపుకున్నారు గ్రామ ప్రజలు తమ బంధువులను స్నేహితులను పిలిపించుకోవడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది వచ్చిన వారితో కలిసిమెలిసి వనభోజనాలనిర్వహించడం జరిగింది.

# శింగనమల మండలంలో టెన్త్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత





**శింగనమల,మేజర్ న్యూస్** : శింగనమల మండలంలోని శింగనమల జెడ్పీహెచ్ పాఠశాలలో 76మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 44మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో హరిక్రిష్ణా 525 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవ్వగా రెండవ స్థానంలో షెక్షావలి 518 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. సోదనపల్లి జెడ్పీహెచ్ పాఠశాలలో 28 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 15 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో శృతి 521 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవ్వగా రెండవ స్థానంలో వర్షిణి 501 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.సలకంచెరువు జెడ్పీహెచ్ పాఠశాలలో 32 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 14 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో సంధ్యా 554 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవ్వగా రెండవ స్థానంలో సతీష్ కుమార్ 514 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.తరిమెల జెడ్పీహెచ్ పాఠశాలలో 66 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 28 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో అఫ్రిన్ 516 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవ్వగా రెండవ స్థానంలో ఇంధూ 493 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.వెస్ట్ నరసాపురం జెడ్పీహెచ్ పాఠశాలలో 18 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 10 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో లీలావతి 524 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవ్వగా రెండవ స్థానంలో ప్రణయ్ కుమార్ 497 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.ఆకులేడు జెడ్పీహెచ్ పాఠశాలలో 17 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 10 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో హాజీరా 454 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవ్వగా రెండవ స్థానంలో కొల్లేశ్వరి 445 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.సీ.బండమీదపల్లి జెడ్పీహెచ్ పాఠశాలలో 29 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 16 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో సింధూ 446 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవ్వగా రెండవ స్థానంలో చైతన్య ప్రియా 431 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.పెరవలి జెడ్పీహెచ్ పాఠశాలలో 14 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 06 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో అనూశ్రీ 412 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవ్వగా రెండవ స్థానంలో గౌతమి 377 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.కేజీబీవీ పాఠశాలలో 36 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 15 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో స్ప్రిత 473 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవ్వగా రెండవ స్థానంలో రూపకళ 452 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.ఏంజేపీ పాఠశాలలో 75 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 56 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో వాసవి 558 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవ్వగా రెండవ స్థానంలో ప్రణయ సాయి 554 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 170 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు వ్రాయగా వారిలో 168 మంది ఉత్తీర్ణత సాధించగా వారిలో దేవీశ్రీ,రాజా రెడ్డిలు ఇద్దరు 591 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారు. రెండవ స్థానంలో భాను చరణ్ ,దీప్తి, యశ్వంత్ 590 మార్కులు సాధించి ముగ్గురు రెండవ స్థానంలో నిలిచారు.పదవ తరగతి పరీక్షలలో మంచి ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులు అందరికి మండల విద్యాశాఖ అధికారులు నరసింహారాజు, శివప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

### ఏపీ పదో తరగతి ఫలితాలను

# బాలికలదే పై చేయి





**తాడిమర్రి మేజర్ న్యూస్** : ఏపీ 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం నాడు ఉదయం విడుదల చేశారు పదో తరగతి ఫలితాలను ప్రభుత్వ వెబ్సైట్లో ద్వారా విడుదల చేశారు అదేవిధంగా వనమిత్ర వాట్సప్ యాప్ మొబైల్ యాప్ లలో ఫలితాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచారు మండలంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జేవీఎం ఆర్డిటి విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులు టాపర్స్ వివరాలు వై భవ్య శ్రీ 568 మార్కులు మండల ప్రథమ స్థానం ఎం భవిత డి భవిత 554 మార్కులు మండల ద్వితీయ స్థానం బి సుకన్య 551 మార్కులు మండల తృతీయ స్థానంలో నిలిచారు అదే విధంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులలో మండల ప్రథమ స్థానంగా జి విశ్వతేజ 54 మార్కులు ద్వితీయ స్థానంలో కె దుర్గేశ్వరి 539 మార్కులు తృతీయ స్థానం ఏ శరణ్య 534 మార్కులు సాధించారు మండలంలోని మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల యందు విద్యార్థులు పాస్ వివరాలు పిన్నదరి పాఠశాల నందు 14 మంది విద్యార్థులకు గాను ఆరు మంది పాస్ కాగా 43% కునుకుంట్ల ప్రభుత్వ పాఠశాల యందు 21 మందికి గాను 8 మంది పాసుగాక 38% దాడి తోట ప్రభుత్వ పాఠశాల నందు 21 మందికి 12 మంది పాస్ కాగా 57% ప్రభుత్వ పాఠశాల తాడిమర్రి నందు 79 మందికి 34 మంది పాస్ గాక 43% కేజీవీబీ తాడిమరి 37 మందికి 26 మంది పాస్ కాగా 70% జేవీఎం ఆర్డిటి నార్పంపల్లి 49 మందికి గాను 46 మంది పాస్ కాగా 94 శాతం ఉత్తీర్ణత సాధించారు మండలంలో మొత్తం విద్యార్థులు 221 మందికి గాను 132 మంది పాస్ కాగా 89 మంది ఫెయిల్ అయినట్లు మండల విద్యాధికారి కృష్ణమోహన్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్నదరి బి కౌశల్య 486 ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేనది ఏ రమ్యశ్రీ 424 జీతేస్తాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కునుకుంట్ల 429 ప్రతిమ స్థానం కే గౌతమి 416 ద్వితీయ స్థానం దాడి తోట రాణి 48 ప్రథమ స్థానం పి హైందవి 482 ద్వితీయస్తాను తాడిమర్ ప్రభుత్వ పాఠశాల విశ్వతేజ 544 ప్రతిమ స్థానం తాడిమర్రి దుర్గేశ్వరి 539 ద్వితీయ స్థానం కస్తూర్బా గాంధీ విద్యాలయం తాడిమర్రి ఏ శరణ్య 534 ప్రథమ స్థానం జ్యోతి 518 ద్వితీయ స్థానం జే వి ఎం ఆర్ డి టి నర్పంపల్లి వై భవిష్య 568 ప్రథమ స్థానం ఎం భవిత 554 డి భవిత 550 స్థానంలో వీరు నిలిచారు. ఈ సందర్భంగా పాసైన విద్యార్థిని విద్యార్థులకు మండల ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల విద్యాధికారి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు అదే విధంగా మరింత బాగా చదువుకొని ఉజ్వల భవిష్యత్తును అధిరోహించి మండలానికి చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు

# ఘనంగా కొల్లాపురమ్మ దేవి ఊరుదేవర

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మండలంలోని కొంతానపల్లి గ్రామంలో బుధవారం కొల్లాపురమ్మ దేవి ఊరుదేవరను ఘనంగా నిర్వహించారు. ఊరుదేవర సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం తెల్లవారు ఝూమున అమ్మవారికి వదిలిన దున్నపోతును ఆలయ ప్రదక్షిణ గావించి బలి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, గ్రంథాలయ మాజీ చేర్మెన్ గౌనుద్దీన్



తో పాటు టీడీపీ మండల కన్వీనర్ హనుమంతుతో కలిసి గ్రామానికి చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వారికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. దేవర సందర్భంగా గ్రామస్థులు కుటుంబసభ్యులు, బంధు మిత్రులతో కలిసి పండుగను ఘనంగా జరుపుకున్నారు. దేవరను పురస్కరించుకుని గ్రామంలో షాపులు వెలయడంతో సందడి నెలకొంది. అలాగే గ్రామ సర్పంచ్ విశ్వనాథ్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు, అధికారులకు విందుభోజనం ఏర్పాటు చేశారు.

# పదిలో మున్సిపల్ హై స్కూల్ విద్యార్థుల హవా

### విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు నాగరాజు





**కదిరి, మేజర్ న్యూస్** : పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఉన్న మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలకు తీటుగా అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించడం పై కదిరి పట్టణ వాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజును అభినందిస్తున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 166 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19 మంది విద్యార్థులు ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని హెచ్ఎం పేర్కొ న్నారు. ద్వితీయ శ్రేణిలో 23 మంది విద్యార్థులు, తృతీయ స్థాయిలో 7మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలియజేశారు. అలాగే 500 మార్కులకు పైగా 16 మంది విద్యార్థులు సాధించారని, భరత్ యాదవ్ 583 మార్కులతో పాఠశాల టాపరుగా నిలిచారని, నవాజ్ 577 మార్కులు, జోష్ణప్రియ 551 ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచినట్లు వివరించారు. ప్రతి సంవత్సరం కదిరి మున్సిపాలిటీలో నా వీవర్స్ కాలనీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులు పొందడం జరుగుతోందని.. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు కృషి కారణంగానే విద్యార్థులు అత్యధిక మార్కులతో కార్పొరేట్ తలదన్నేలా ఉత్తీర్ణత సాధించడం జరుగుతుంది. అలాగే ఉత్తం మార్కులు సాధించిన విద్యార్థులను అచ్చంతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. తమకు సహకారం అందిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు హెచ్ ఎం పేర్కొన్నారు.

# దొంగతనం కేసులో నలుగురు అరెస్ట్.

**-ఒక బంగారు మాంగల్యం గొలుసు , ఒక వెండి మెడ గొలుసు లభ్యం..**

**- రెండు ద్విచక్ర వాహనాలు సీజ్...**

**- ట్రైనీ డిఎస్పి ఉదయపావని, పట్టణ సీఐ నగేష్ బాబు.**



మడకశిర మేజర్ న్యూస్: సత్య సాయి జిల్లా ఎస్పీ రత్న, పెనుకొండ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి నరసింహప్ప ఆదేశాల మేరకు ట్రైనీ డిఎస్పి ఉదయపావని పట్టణ సిఐ. నగేష్ బాబు తమ సిబ్బందితో కలసి బుధవారం కళ్ళు మరి గ్రామం వద్ద ప్రధాన రహదారిలో వాహనములు తనికి చేస్తూండగా అదే సమయంలో ఒక స్కూటీ మోటార్ సైకిల్ మరియు ఒక డిస్కవర్ మోటర్ సైకిల్ లో నలుగురు వ్యక్తులు కళ్లుమర్రి గ్రామము వైపు నుండి హిందూపురం రోడ్డు వైపు వెళుతుండగా.. వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బందిని చూసి వారి భయపడుతూ వాహనములను వెనుకకు తిప్పుకొని వెల్లుపోవుటకు ప్రయత్నించారని వారిని వెంబడించి వ్యక్తులను పోలీస్ అధికారులు పట్టుకొని విచారించగా హరీష్, రమేష్, రాకేష్ బాబు, అరవింద్ నలుగురు యువకులు జల్సాలకు చెడు వ్యాసనాలకు బానిసై గత శుక్రవారం రోజు తెల్లవారుజామున కళ్ళుమరి గ్రామానికి చెందిన ఈడిగ శ్రీనివాసులు, భార్య ఈడిగ సుభాషిణిని ఇద్దరు వారి ద్విచక్ర వాహనంపై పొలం వద్దకు వెళుతుండగా వారిని వెంబడించి వారి వద్ద ఉన్న ఒక బంగారు మాంగల్యం గొలుసు, ఒక వెండి మెడ గొలుసు దొంగలించామని, ఆ గొలుసులను రమేష్ యొక్క ఇంటిలో దాచి పెట్టి ఎవ్వరికీ అనుమానము రాకుండా చూసుకొని బుధవారం.వాటిని అమ్ముకొని అందులో వచ్చిన డబ్బును అందరము సరిసమానంగా పంచుకోవాలనే ఉద్దేశంతో వెళ్తున్నామని నిందితులు నేరం ఒప్పుకున్నారని పోలీస్ అధికారులు తెలిపారు., వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ట్రైనీ డిఎస్పి ఉదయపావని, పట్టణ సీఐ నాగేష్ బాబు లు తెలిపారు.ఈ దొంగతనం కేసును ఐదు రోజులకే చేదించిన పట్టణ సిఐ నగేష్ బాబును, ట్రైనీ డిఎస్పీ ఉదయపావని మరియు పోలీస్ సిబ్బంది పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐసి ముత్యాలప్ప, కానిస్టేబుళ్లు రామిరెడ్డి అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని గుత్తి మండలంలో ఉన్న గొల్లల దొడ్డి గిరిజన గురుకుల కళాశాలలో 2025- 26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ గ్రూపులలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 -25 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్సి చదివిన గిరిజన విద్యార్థులు, ఇతర కులాల విద్యార్థులు నుంచి విద్యార్థులు అర్హులని తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ గ్రూపులలో ఒక్కో గ్రూపుకు 40 సీట్లు ఖాళీలు ఉంటాయని, ఇందులో గిరిజన విద్యార్థులకు 36 సీట్లు, ఎస్సీ విద్యార్థులకు ఒకటి, బీసీ విద్యార్థులకు ఒకటి, ఓసి విద్యార్థులకు ఒకటి, దివ్యాంగ విద్యార్థులకు ఒక సీటు చొప్పున కేటాయించినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన గిరిజన బాలుర విద్యార్థులు హెచ్ టీ టిపిఎస్. టిడబ్ల్యూఆర్ఈఐఆర్ ఎస్ఈటి. ఏపీసిఎఫ్ఎస్.ఇన్ లో మే నెల ఏడో తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం సెల్ నెం. 9885369079, అని 8978239363, 8341603090కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 1996- 97లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఒకరికి ఒకరు ఆలింగము చేసుకొని ఆ రోజులు జ్ఞాపకం ని నెమరు వేసుకుంటూ కూసి కూసిగా గడిపారు పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో సహ పాల్గొని రోజంతా ఎంతో సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా గురువులను విద్యార్థులు సన్మానించారు. ముందుగా సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. చాలామంది ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు సమ్మేళాలు చేసుకుని సరదాగా గడిపి వెళ్లిపోయారు గాని చదివిన పాఠశాలను గుర్తుపెట్టుకుని ఏదో ఒక గుర్తింపు చేయాలనే ఉద్దేశంతో గతంలో పూర్వ విద్యార్థులు కూడా ఆ పాఠశాలకు గేటు నిర్మాణం చేయించారు. అలాగే 1996 - 97 లో చదివిన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి చదువుల తల్లి సరస్వతి ప్రతిరోజు విద్యార్థులు పూజించేలా మంచి కార్యాన్ని చేపట్టారని స్థానికులు తెలిపారు.

## ఉగ్రదాడి హేయమైన చర్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం సమీపంలో పర్యాటకులపై ఉగ్రవాదులు పర్యాటకులపై తుపాకులతో దాడులకు పాల్పడడం హేయమైన చర్యగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, ఏసీ ఎర్రి స్వామి, కొడికి గోవిందు, జోగి వెంకటేశులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు వై. విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కాశ్మీర్ ఉగ్ర దాడిని నిరసిస్తూ బుధవారం రాత్రి పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి వెంబడి గడియార స్తంభం వరకు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అమాయక ప్రజలపై ఉగ్రవాదుల దాడి దారుణమైన చర్యగా మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, గురికాల ఓబులేసు, జోగి బీమా, ఆసిఫ్, మైనుద్దీన్, విశ్రాంత ఉపాధ్యాయుల ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు

- దళితులను గ్రామ బహిష్కరణ చేసిన స్పందించని ప్రభుత్వం.
- వైయస్సార్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి.



మడకశిర మేజర్ న్యూస్ : మీరు దళితులు మాతో పాటు కలిసి ఉంటారా? మీరు మాతో కలిసి ఉండడానికి అర్హులా అని అధికార పార్టీకి సంబంధించి ఒక కులం వారు అన్నమయ్య జిల్లా రాజంపేట లో మాదిగపల్లెకి చెందిన దళితులను వివక్షకు గురి చేసిన సంఘటన కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఆధునిక యుగంలో దళితవాడలు ఇంకా వెలివేతలకు గురి అవుతున్నాయి అంటే మనం ఏ సమాజంలో ఉన్నాం అనేది సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా ఎవరు మాత్రం ఎస్సీ కులంలో పుట్టాలని కోరుకుంటారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. అంతేకాకుండాంమూడు రోజుల క్రితం స్వయానా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో కూడా దళితులను సాంఘిక బహిష్కరణ గురిచేసి దళితులకు ఎటువంటి నిత్యావసరాలు ఇవ్వొద్దని వారందరినీ వెలివేసిన పరిస్థితి ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో దళితవాడల మీద దాడులు, వెలివేతలు జరుగుతున్నాయన్నారు. దళిత మహిళల మానప్రాణాలు గాల్లో కలిసిపోతున్నప్పటికీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. కూటమి ప్రభుత్వానికి దళితులంటే చిన్నచూపు ని ఇటీవల జరిగిన ఘటనలే ఉదాహరణంగా చెప్పవచ్చునని, ఇప్పటికైనా దళితులపై చంద్రబాబుకు ప్రేమ ఉంటే దాడులు బహిష్కరణలు అరికట్టి అన్ని వర్గాల ప్రజల సమానంగా దళితులు ను కూడా అభివృద్ధి చేయాలని లేకపోతే ఈ ప్రభుత్వం దళిత ద్రోహిగా ప్రభుత్వంగా నిలిచిపోతుందని వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు జమ్మనిపల్లి నరసింహమూర్తి తెలిపారు.

## పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు









**అగళి మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు బుధవారం వెలువడిన ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 39 మంది పరీక్ష రాయగా 21 మంది ఉత్తీర్ణులై 54 శాతం మంది ఉత్తీర్ణులైనారని ఇందులో హాస్టల్లో చదువుతున్న విద్యార్థి దీపక్ నాయక్ 543 మార్కులతో స్కూల్ టాపర్ గా, యాసీన్ మాలిక్ 527 మార్కులతో సెకండ్ స్కూల్ టాపర్ గా, సుల్తాన్ ఖాన్ 521 మార్కులతో తృతీయ స్కూల్ టాపర్ గా నిలిచారు. మధు డి జిల్లా పరిషత్ పాఠశాలలో 60 మంది పరీక్ష రాయగా 45 మంది ఉత్తీర్ణులై 75 శాతం మంది ఉత్తీర్ణులైనారని వి. చందన 586 మార్కులతో మండల టాపర్ గాను, ఎస్. నేహా రెడ్డి 581 మార్కులతో మండల సెకండ్ టాపర్ గాను, కే. విశ్వనాథ్ 569 మార్కులతో మండల తృతీయ టాపర్ గా నిలిచారు. ఇనగలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 56 మంది పరీక్ష రాయగ 35 మంది ఉత్తీర్ణులైనరని 63 శాతం మంది ఉత్తీర్ణులవగా టి. అమృత 569 మార్కులతో స్కూల్ టాపర్ గాను, తేజస్ గౌడ 546 మార్కులతో సెకండ్ స్కూల్ టాపర్ గా నిలిచారు. రాగే లింగన పల్లి హైస్కూల్లో 21 మంది పరీక్ష రాయగా 13 మంది ఉత్తీర్ణులైనట్లు 62 శాతం మంది ఉత్తీర్ణులైనరని నందిని 513 మార్కులతో స్కూల్ టాపర్ గాను, అర్చన 4 97 మార్కులతో సెకండ్ స్కూల్ టాపర్ గా నిలిచారు. పి.బ్యాడిగెర హైస్కూల్లో 20 మందికి గాను 14 మంది ఉత్తీర్ణులై 70 శాతం మంది ఉత్తీర్ణులైనారని, మహాలక్ష్మి 51 మార్కులతో స్కూల్ టాపర్ గా ను,ఆర్. కృతిక 482 మార్కులతో స్కూల్ సెకండ్ టాపర్ గా నిలిచారు ఇరిగేపల్లి హైస్కూల్లో 18 మందికి గాను 12 మంది పాసవగా 67 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు . ఎస్. అనిత 533 మార్కులతో స్కూల్ టాపర్ గాను, ఎం. భవ్య 457 మార్కులతో స్కూల్ సెకండ్ టాపర్ గా నిలిచారు. ఏపీ మోడల్ స్కూల్లో 85 మంది పరీక్ష రాయగా 67 మంది పాస్ అవ్వగా 79 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనరని బి. అమ్మాజీ 552 మార్కులతో స్కూల్ టాపర్ గాను, సాయి గీత 519 మార్కులతో స్కూల్ సెకండ్ టాపర్ గా నిలిచింది. కస్తూరిబా గాంధీ పాఠశాలలో 35 మంది పరీక్ష రాయగా 29 మంది పాస్ అవ్వగా 83 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనరని ఎన్. రక్షిత 53 2 మార్కులతో స్కూల్ టాపర్ గాను, నవ్య శ్రీ 496 మార్కులతో స్కూల్ సెకండ్ టాపర్ గాను, అంజలి 492 మార్కులతో తృతీయ స్కూల్ టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారి చంద్రశేఖర్ నాయుడు హెచ్ఎం వరదరాజు, ఎస్ ఓ. నాగరత్నమ్మ, ప్రిన్సిపల్ జాఫర్ మరియు ఉపాధ్యాయ బృందము విద్యార్థులను అభినందించారు.




## రైతుల బంగారు రుణాలు వడ్డీ కట్టించుకుని రెన్యూవల్ చేయాలి

**తహసిల్దార్ కు, బ్యాంక్ అధికారులకు వినతి పత్రం అందజేసిన... ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని తహసిల్దార్ ఎస్ షర్మిల బ్యాంక్ అధికారులకు జిల్లా ఏపీ రైతు జిల్లా సంఘం నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఏపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్ రాయుడు, మండల కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైతులు పెట్టుబడి ఖర్చులకు వడ్డీ వ్యాపారస్తుల నుండి అప్పులు చేసి కుటుంబంలో ఉన్న కొద్ది బంగారం బ్యాంకులలో తాకట్టు పెట్టి కష్టపడి పంటలు పండిస్తున్న కష్టానికి తగ్గ ప్రతిఫలం రాకపోగా అప్పులు ఆత్మహత్యలే మిగులుతున్నాయి. పెట్టుబడి ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినాయి. ఎరువులు పురుగు మందులు వ్యవసాయ పరికరాలు పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిపోయి పెట్టుబడి ఖర్చులు పెరిగాయి. పంటలు పండక వచ్చిన కొద్ది పంట కూడా మార్కెట్లో ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెట్టుబడికి వడ్డీ వ్యాపారస్తుల నుండి తెచ్చిన అప్పుల కు వడ్డీలు కట్టడానికి కూడా రాకపో వడంతో ఆర్థిక ఇబ్బందుల్లో రైతాం గం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ మొత్తంలో కరువు మండలాలు ప్రకటించి పంట నష్టపరిహారం ఇన్సూరెన్స్ ప్రకటించకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులలో వున్నారు. గత 20 సంవత్సరాలుగా జిల్లాలో కరువు పరిస్థితుల దృష్ట్యా బంగారు రుణాలు పంట రుణాలు వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేసే పరిస్థితి కొనసాగుతున్నది. కానీ ప్రస్తుతం బ్యాంకులలో రైతులు బంగారు రుణాలు తాకట్టు పెట్టి తీసుకున్న రుణాలు అసలు వడ్డీ కట్టి రెన్యువల్ చేసుకోవాలని పై నుండి ఆదేశాలు వచ్చాయని అధికారులు చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో రైతులు ఉన్నారు. అసలు కట్టాలంటే వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉన్నది కావున రైతులకు నష్టం చేసే అసలు వడ్డీ కట్టమని వచ్చిన ఆదేశాలు రద్దు చేసి పాత పద్ధతిలోనే రెన్యువల్ చేసేవిధంగా ప్రభుత్వం బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చి పాత పద్ధతిలోని బంగారు రుణాలు పంట రుణాలు రెన్యువల్ చేసి రైతులను ఆదుకోవాలని ఈ విషయాలపై అధికారులకు వినతి పత్రం అందజేశామని తెలిపారు. రైతులు బంగారు, పంటరుణాలు వడ్డీ కట్టించుకుని రెన్యువల్ చేయాలని, పంట రుణాలు రెన్యువల్ దృష్ట్యా బ్యాంకుల వద్ద త్రాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలి, బ్యాంకులకు వచ్చిన సర్కులర్స్ తెలుగులో నోటీస్ బోర్డులో పెట్టాలి,ప్రతి రైతుకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలి, పంట రుణాలు మార్టిగేజ్ (తాకట్టు) లేకుండా 5 లక్షల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.